# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 162 | పేజీలు : 08 | శనివారం | 20-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.




2

## మరోసారి సీఎం కావడం ఖాయం

రాహుల్ పీఎం, రేవంత్ మరోసారి సీఎం కావడం ఖాయం: కడియం శ్రీహరి

- స్టేషన్ ఘన్ పూర్ లో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు
- కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ కేక్ కట్ చేసిన కడియం శ్రీహరి
- కేసీఆర్ కు ప్రజలు ఎలాంటి గుణపాఠం చెప్పారో అందరం చూశామని వ్యాఖ్య
- మోద ప్రభుత్వానికి కూడా అదే రీతిలో బుద్ధి చెబుతారన్న శ్రీహరి

## అమెరికా దాడిలో మృతి..

విశాఖకు చేరిన నావికుడు సురేశ్ మృతదేహం



2

- అమెరికా దాడిలో మరణించిన నావికుడు పట్నాల సురేశ్
- విశాఖకు చేరిన సురేశ్ మృతదేహం
- తమ కుటుంబానికి ఆయనే ఏకైక ఆధారమని భార్య ఆవేదన
- కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వ విప్ గణబాబు హామీ

## మధ్యలోకి వస్తే ఖబడ్దార్.. మళ్లీ వెంటబడి ఓడిస్తాం

మంత్రి శ్రీధర్ బాబుకు కవిత మాస్ వార్నింగ్



2


- సింగరేణి బాయిబాట కార్యక్రమంలో పాల్గొన్న కవిత
- కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసా
- కార్మికులను కలవకుండా పోలీసులు ఆంక్షలు పెడుతున్నారని మండిపాటు

## ఫొటో కోసం అడుక్కున్న మెలోనీ.. ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు

వాషింగ్టన్, జూన్ 19 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో వివాదానికి తెరతీశారు. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 శిఖరాగ్ర సమావేశంలో తనతో ఫొటో తీసుకోవాలంటూ ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ వేడుకున్నారని ట్రంప్ పేర్కొన్నారు. అయితే మెలోనీ ఈ వ్యాఖ్యలను వెంటనే తోసిపుచ్చారు. అది పూర్తిగా కల్పితమంటూ ఆమె కొట్టిపారేశారు. ఇరాన్‌తో యుద్ధం విషయమై అమెరికా అధ్యక్షుడికి, ఇటలీ ప్రధానికి మధ్య విభేదాలు పొడసూపాయి. ఇరాన్‌తో యుద్ధాన్ని మెలోనీ వ్యతిరేకించడంతో కొంతకాలంగా ట్రంప్ ఆమెపై ఆగ్రహాన్ని ప్రకటిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 శిఖరాగ్ర సమావేశానికి వీరు ఉభయులూ హాజరయ్యారు. అనంతరం ఇటాలియన్ టెలివిజన్ చానెల్ లా7కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మెలోనీపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి

# 100 మంది అంబేడ్కర్లు రావాలి!

- దళిత, గిరిజన, బలహీన వర్గాల నుంచి దేశాన్ని ఏలే నాయకులు కావాలి
- మన తలరాతలు మారేది తరగతి గదుల్లోనే ప్రభుత్వం అందించే సంక్షేమం కంటే విద్యే ముఖ్యం
- మీకేం కావాలన్నా నిమిషాల్లో చేసే బాధ్యత నాది
- ఆరుట్ల స్కూల్లో ఇప్పటికే నో అడ్మిషన్ బోర్డు గత పదేళ్లలో విద్యా శాఖ విధ్వంసానికి గురైంది
- దాన్ని ఇప్పుడు వికాసం వైపు నడిపిస్తున్నా
- 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

"సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో చదువుకుని ఇవాళ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులుగా మారిన ముగ్గురిని గవర్నర్‌కి పరిచయం చేశాను. నా సోషల్ వెల్ఫేర్ పిల్లలు దేశాన్ని ఏలే నాయకులు కావాలి. శాస్త్రవేత్తలు కావాలి. ఆనాడు ఒక్క అంబేడ్కర్ వస్తేనే ప్రపంచానికి దిక్సూచి అయ్యారు. తెలంగాణ దళిత, గిరిజన, బలహీన వర్గాల నుంచి 100 మంది అంబేడ్కర్లు రావాలి. ఆ శక్తి మీలో ఉంది" అని విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మన తలరాతలు మారేది కేవలం తరగతి గదుల్లోనేనని, ప్రభుత్వం ఇచ్చే సంక్షేమం కంటే విద్యే ముఖ్యమని నొక్కిచెప్పారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న 27.50 లక్షల మంది విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఎల్బీ స్టేడియంలో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా హాజరయ్యారు. కిట్ల పంపిణీని గవర్నర్‌తో కలిసి సీఎం రేవంత్ ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో; వసతి గృహ విద్యార్థులకు 10; పాఠశాల విద్యార్థులకు ఏడు వస్తువులతో పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.50.73 కోట్లతో గవర్నర్ చేతుల మీదుగా వర్చువల్‌గా శంకుస్థాపనలు జరిగాయి. అందులో రూ.36.65 కోట్లతో వివిధ జిల్లాల్లో

## మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారు



- సంగారెడ్డిలో రాహుల్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన జగ్గారెడ్డి దంపతులు
- రాహుల్ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారన్న జగ్గారెడ్డి
- దేశం కోసం మోదీ ఏం చేశారో బీజేపీ నేతలు చెప్పగలరా అని ప్రశ్న

2

## ఫోన్‌కన్నా పుస్తకమే మిన్న

: అడ్లూరి



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

సెల్‌ఫోన్ కంటే పుస్తకమే ఎక్కువ శక్తిని ఇస్తుందని, సోషల్ మీడియా పైన కాకుండా లక్ష్యాల సాధనపైనే సమయం ఎక్కువగా వెచ్చించాలని విద్యార్థులకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. తెలంగాణ భవిష్యత్తు విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన కిట్ల పంపిణీ కార్యక్రమంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడారు. విద్యార్థుల కృషి, సంకల్పమే వారి భవిష్యత్తును నిర్ణయిస్తుందే తప్ప వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి కాదన్నారు. ప్రస్తుతం గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులే రేపటి ఐఏఎస్ అధికారులు, వైద్యులు, ఇంజినీర్లు,

## నిబంధనలు పాటిస్తేనే క్రషర్లకు అనుమతి

- క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చిపెట్టే కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మన వనరులే మన పెట్టుబడి అని పేర్కొన్నారు. ఆదాయ వనరుల సమీకరణ మంత్రివర్గ ఉప సంఘం శుక్రవారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశంలో

## ఓటర్ల జాబితా ప్రక్షాళన...

### జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే

- తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సన్నాహాలు
- జూన్ 25 నుంచి ఇంటింటికి వచ్చి వివరాల సేకరణ
- సుమారు 25 ఏళ్ల తర్వాత జరుగుతున్న అతిపెద్ద కసరత్తు
- సన్నద్ధతపై అధికారులతో సీఈఓ సుదర్శన్ రెడ్డి సమీక్ష



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళనకు ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. సుమారు 25 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) - 2026' కార్యక్రమాన్ని జూన్ 25 నుంచి చేపట్టనున్నారు. ఈ కార్యక్రమ

## నవ భారత నిర్మాణం జరగాల్సి ఉంది

- రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా నవ భారత నిర్మాణం జరగాల్సి ఉంది: మహేశ్ గౌడ్
- రాహుల్ జన్మదినం సందర్భంగా గాంధీ భవన్ లో కేక్ కట్ చేసిన మహేశ్ గౌడ్
- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే రాహుల్ లక్ష్యమని వెల్లడి
- కార్పొరేట్ పెత్తందారుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తోందని విమర్శ



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నాంపల్లిలోని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం 'గాంధీ భవన్'లో వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భారీ కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ... దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, సమాన అవకాశాలు కల్పించడమే రాహుల్ గాంధీ ప్రధాన రాజకీయ లక్ష్యమని అన్నారు. "దేశంలో నిరుద్యోగం, నిత్యావసరాల ధరల పెరుగుదల వంటి కీలక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా వివిధ ఉద్యోగ నియామక పరీక్షల్లో తరచూ జరుగుతున్న పేపర్ లీకేజీల వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. యువతకు సరైన ఉపాధి అవకాశాలు దక్కాలంటే కేంద్ర ప్రభుత్వ విధానాల్లో స్పష్టమైన మార్పు రావాలి" అని చెప్పారు. రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, యువత సాధికారతతో కూడిన నవ భారత నిర్మాణం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కేవలం కొద్దిమంది కార్పొరేట్ పెత్తందారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగుల హక్కుల రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడుతుందని స్పష్టం చేశారు. దేశ ప్రజలకు మరింత సేవలందించేందుకు రాహుల్ గాంధీకి భగవంతుడు దీర్ఘాయుష్షును, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మిస్తాయి..

మాకు ఇగోలు లేవు: కోల్‌కతాలో నారా లోకేశ్

కోల్‌కతాలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సదస్సులో లోకేశ్ కీలక ప్రసంగం

స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ అనే మూడు సూత్రాలతో ఏపీ ముందుకు వెళ్తోందని వెల్లడి

రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పెట్టుబడిదారులకు ఆహ్వానం



2

హైదరాబాద్ పల్స్,డెస్క్

బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మించగలవని, రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ అనే మూడు ప్రధాన సూత్రాలను ప్రత్యేకతలుగా చేసుకుని ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందని, ఈ అభివృద్ధి ప్రయాణంలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కోల్‌కతాలోని ఐటీసీ సోనార్ హోటల్‌లో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 'ఏపీలో

## నిబంధనలు పాటిస్తేనే
# క్రషర్లకు అనుమతి

మొదటి పేజీ తరువాయి

మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావులతో కలిసి భట్టి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా చట్టపరమైన నిబంధనలు, పర్యావరణ నియమాలను పాటించే క్రషర్లకే ఇకపై అనుమతులు ఇవ్వాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. అలాగే నది ఇసుకతో పోలిస్తే తక్కువ ధరకే లభించే రోబో శాండ్ (ఎమ్-శాండ్) వినియోగాన్ని ప్రోత్సహించాలని కమిటీ భావించింది. పొరుగు రాష్ట్రాలకు ఇసుకను ఎగుమతి చేయడంపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. లోయర్ మానేరు, అప్పర్ మానేరు, మేడిగడ్డ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పూడికతీత పనులను ఈ సందర్భంగా కమిటీ సమీక్షించింది. మరోవైపు, గోవా, కేరళ వంటి రాష్ట్రాల తరహాలో మన రాష్ట్రంలోనూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి, తద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు రాష్ట్ర జీఎ?సడీపీని పెంచాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ముఖ్యంగా టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హెల్త్ టూరిజం విభాగాల్లో ప్రగతి సాధించాలని, వారాంతాల్లో హెలికాప్టర్ టూరిజాన్ని పెంచేలా చూడాలని అధికారులను ఆదేశించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్ పరిధిలో కొత్త పర్యటక ప్రాజెక్టులు చేపట్టాలన్నారు. టూరిజం ఆస్తులను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) మోడల్‌లో అభివృద్ధి చేసి సంపద సృష్టించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి క్యాబినెట్‌కు సమర్పించాలని చెప్పారు. రాష్ట్రంలో భూముల విలువల సవరణ చేయడం వల్ల రిజిస్ట్రేషన్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని అధికారులు కమిటీకి వివరించారు.

# అమెరికా దాడిలో మృతి..
## విశాఖకు చేరిన నావికుడు సురేశ్ మృతదేహం

మొదటి పేజీ తరువాయి

ఒమన్ గల్ఫ్‌లో అమెరికా జరిపిన సైనిక దాడిలో మరణించిన విశాఖపట్నం వాసి, చీఫ్ మెరైన్ ఇంజినీర్ పట్నాల సురేశ్ (44) మృతదేహం శుక్రవారం నగరానికి చేరుకుంది. ఆయన భౌతికకాయాన్ని చూసి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషాద ఘటనతో శ్రీనివాస్ నగర్‌లోని ఆయన నివాసం ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. జూన్ 10న ఒమన్ గల్ఫ్‌లో ప్రయాణిస్తున్న 'ఎంటీ సెట్టిబెల్లో' అనే ఆయిల్ ట్యాంకర్‌పై అమెరికా దళాలు దాడి చేశాయి. ఈ ఘటనలో ట్యాంకర్‌లోని ముగ్గురు భారతీయ సిబ్బంది మరణించగా, 21 మందిని సురక్షితంగా కాపాడారు. మృతుల్లో పట్నాల సురేశ్‌తో పాటు హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఆదిత్య శర్మ, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన శివానంద్ చౌరాసియా ఉన్నారు. మిగతా ఇద్దరి మృతదేహాలను జూన్ 17నే భారత్‌కు తరలించారు. అమెరికా ఆంక్షలను ఉల్లంఘించి ఇరాన్ నుంచి చమురు రవాణా చేస్తున్నందునే ట్యాంకర్‌పై దాడి చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ప్రకటించింది. అయితే, ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు అమెరికా రాయబారికి సమన్లు జారీ చేసి తన నిరసనను తెలియజేసింది. ఈ సందర్భంగా సురేశ్ భార్య భార్గవి మాట్లాడుతూ, "మా కుటుంబానికి ఆయనే ఏకైక ఆధారం. ఇప్పుడు నేను నా ఇద్దరు పిల్లలను ఎలా పెంచాలి?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు) సురేశ్ కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం సురేశ్ అంత్యక్రియలు నిర్వహించారు.

## బలమైన రాష్ట్రాలే
# బలమైన దేశాన్ని నిర్మిస్తాయి..

మొదటి పేజీ తరువాయి

పెట్టుబడులకు గల అవకాశాలు' అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో లోకేశ్ తన ప్రసంగంతో పెట్టుబడిదారులను ఆకట్టుకున్నారు.

**బెంగాల్ స్ఫూర్తి.. రాష్ట్రాల మధ్య పోటీ అవసరం**

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "ఈ రోజు బెంగాల్ ఏది ఆలోచిస్తుందో, రేపు భారత్ అదే ఆలోచిస్తుందని చిన్నప్పటి నుంచి వింటూ పెరిగాను. భారతదేశ మేధో, సాంస్కృతిక, ఆర్థిక ప్రయాణానికి కోల్‌కతాయే రాజధానిగా నేను భావిస్తాను. బలమైన బెంగాల్ అంటే బలమైన భారతదేశం అని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని అన్నారు. అంతకుముందు రోజు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రితో సమావేశమైన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, అభివృద్ధి పట్ల ఆమె అంకితభావం తనకు స్ఫూర్తినిచ్చిందన్నారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉంటేనే దేశం పురోగమిస్తుందని, అదే సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుని తమ బలాలను పెంచుకోవాలని అభిప్రాయపడ్డారు. భూమి అనేది భారతీయులకు భావోద్వేగంతో కూడిన అంశమైనప్పటికీ, అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతులను ఎలా ఒప్పించగలిగామో పశ్చిమబెంగాల్ సీఎంకు వివరించినట్లు తెలిపారు.

**ఏపీ పెట్టుబడుల గమ్యస్థానం.. మూడు 'ఎస్' ల మంత్రం**

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం స్థిరత్వంతో ముందుకు సాగుతోందని, ఆయన అమలు చేస్తున్న సంస్కరణలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. దేశానికి వస్తున్న మొత్తం పెట్టుబడులలో 25 శాతం ఏపీకే వస్తున్నాయని గుర్తుచేశారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ విజయానికి మూడు 'ఎస్'లే (రూూ) కారణమని వివరించారు. మొదటిది 'స్పీడ్' (వేగం) అని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దశను దాటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అమలు చేస్తున్నామని తెలిపారు. 13 నెలల్లోనే గూగుల్ వంటి అతిపెద్ద విదేశీ పెట్టుబడిని సాధించడం, ఒకే జూమ్ కాల్‌తో ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును ఖరారు చేయడం, పుట్టపర్తిలో 37 రోజుల్లో 600 ఎకరాలు సేకరించి శంకుస్థాపన చేయడం తమ వేగానికి నిదర్శనమన్నారు. రెండోది 'స్టెబిలిటీ' (స్థిరత్వం) అని, విధానాల్లో స్థిరత్వాన్ని కొనసాగిస్తూ పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. మూడోది 'సర్వీస్' (సేవ) అని, ప్రభుత్వాలను నియంత్రణ సంస్థలుగా కాకుండా సేవలందించే భాగస్వాములుగా తాము భావిస్తామన్నారు. "కస్టమర్ ఈజ్ గాడ్ అనే మార్వాడీల స్ఫూర్తితో మీకు సేవ చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మీరు మా కస్టమర్లు" అని పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి అన్నారు.

# మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారు

మొదటి పేజీ తరువాయి

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తన మార్క్ పొలిటికల్ కామెంట్స్‌తో మరోసారి వార్తల్లో నిలిచారు. సంగారెడ్డి వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగ్గారెడ్డి, ఆయన భార్య ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ లాంటి జాతీయ స్థాయి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నాడు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చినవేనని జగ్గారెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ కష్టపడి నిర్మించిన ఇలాంటి ప్రభుత్వ ఆస్తులను... నేటి బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రైవేటీకరణ చేస్తూ లూటీ చేస్తోందని మండిపడ్డారు. "నెహ్రూ పాలనను బ్రేక్ చేశామని బీజేపీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. రాహుల్ గాంధీ ముత్తాత (నెహ్రూ), నానమ్మ (ఇందిరా గాంధీ), తండ్రి (రాజీవ్ గాంధీ), తల్లి (సోనియా గాంధీ) ఈ దేశం కోసం ఏం త్యాగాలు చేశారో, ఎలాంటి సంస్థలు నిర్మించారో నేను ఆధారాలతో సహా వివరిస్తా. మరి గత 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న ప్రధాని మోదీ దేశానికి ఏం చేశారో బీజేపీ నేతలు సమాధానం చెబుతారా?" అని సూటిగా ప్రశ్నించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని... ఈ లెక్కన దేశ యువతకు ఇప్పటివరకు ఏకంగా 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారంటూ జగ్గారెడ్డి మండిపడ్డారు. దేశం బాగుపడాలన్నా, నిరుద్యోగం అంతమవ్వాలన్నా రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం ప్రెస్‌మీట్‌లకే పరిమితం కాకుండా.. రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకల జ్ఞాపకార్థం జగ్గారెడ్డి దంపతులు దాదాపు 350 మంది పాఠశాల చిన్నారులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు.

# ఓటర్ల జాబితా ప్రక్షాళన...

మొదటి పేజీ తరువాయి

సన్నద్ధతపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి గురువారం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారులు (డీఈఓలు), ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్‌ఓలు), అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డితో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు), ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి, వాటిని ధృవీకరిస్తారు. నకిలీ, మరణించిన మరియు చిరునామా మారిన ఓటర్లను జాబితా నుంచి తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 35,000 మందికి పైగా బీఎల్‌ఓలు, దాదాపు 26,000 మంది బూత్ లెవల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించనున్నారు. 2026 అక్టోబర్ 1వ తేదీని అర్హత తేదీగా ప్రామాణికంగా తీసుకుని తుది ఓటరు జాబితాను ప్రచురిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 3.39 కోట్ల మంది ఓటర్ల వివరాలను ఈ సర్వేలో సమగ్రంగా పరిశీలించనున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మధ్యలోకి వస్తే ఖబడ్దార్..
# మళ్లీ వెంటబడి ఓడిస్తాం

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించిన సింగరేణి 'బాయిబాట' కార్యక్రమం తీవ్ర రాజకీయ వేడిని రగిల్చింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును టార్గెట్ చేస్తూ తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కార్మికులకు, మాకు మధ్య రావాలని చూస్తే ఖబడ్దార్. గతంలో చేసిన తప్పులకే నిన్ను వెంటబడి ఓడించాం. మళ్లీ అదే పునరావృతమైతే వచ్చే ఎన్నికల్లోనూ నిన్ను వెంటాడి మరీ ఓడిస్తాం" అంటూ మంత్రి శ్రీధర్ బాబుకు ఆమె మాస్ వార్నింగ్ ఇచ్చారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా కల్వకుంట్ల కవిత అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు అండర్‌గ్రౌండ్ మైన్‌లోకి దిగి కార్మికులతో ముఖాముఖి మాట్లాడారు. నల్లబొగ్గు బావుల్లో కార్మికులు పడుతున్న కష్టాలను, ప్రాణసంకట పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక కార్మికుడు తను అనుభవిస్తున్న ఇబ్బందులను వివరిస్తుండగా కవిత తీవ్ర చలనానికి లోనై మైన్ లోపలే కంటతడి పెట్టారు. కార్మికులకు తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసానిచ్చారు. అనంతరం బొగ్గు గని వద్ద నిర్వహించిన భారీ గేట్ మీటింగ్‌లో కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర తెలంగాణకు ఆర్థిక వెన్నెముకగా నిలిచిన సింగరేణి సంస్థకు ప్రస్తుత ప్రభుత్వమే పెద్ద విద్రోహిగా మారిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి దాదాపు రూ. 50 వేల కోట్ల బకాయిలు పెట్టడం వల్లే సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అధికారులకు ప్రొడక్షన్ టార్గెట్లు పెంచడంపై ఉన్న శ్రద్ధ... కార్మికులకు కనీస సౌకర్యాలు, ఆధునిక పనిముట్లు కల్పించడంపై లేదని మండిపడ్డారు. "అండర్‌గ్రౌండ్ మైనింగ్‌లో మెషినరీని అప్‌గ్రేడ్ చేయడం లేదు. మ్యాన్ చైర్ మీద 45 నిమిషాల పాటు ప్రయాణించడం వల్ల కార్మికులు తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతున్నారు. సింగరేణిలో ఇప్పటికీ బ్రిటిష్ కాలం నాటి దోపిడీ వ్యవస్థ నడుస్తోంది. జేఎంఐటీ లో ఉన్న వారికి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ప్రమోషన్లు ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారు" అని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను సింగరేణి కార్మికులను కలవకుండా ఉండేందుకు గత నాలుగు రోజులుగా పోలీసులు ఆంక్షలు పెడుతూ అడ్డుకుంటున్నారని కవిత ఆరోపించారు. అసలు సింగరేణి పరిధిలోకి పోలీసులకు అనుమతే లేదని, గేట్ మీటింగ్‌కు వస్తే కార్మికుల జీతాలు కట్ చేస్తామని యాజమాన్యం బెదిరించడం దుర్మార్గమన్నారు. ఒక్క కార్మికుడి జీతం కట్ చేసినా తాను ఇక్కడే గని ముందే ధర్నాకు కూర్చుంటానని హెచ్చరించారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## మరోసారి సీఎం
# కావడం ఖాయం

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన బర్త్‌డే సెలబ్రేషన్స్‌లో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ కేక్ కట్ చేసిన కడియం.. దేశ, రాష్ట్ర రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో దేశానికి రాహుల్ గాంధీ పీఎం కావడం, ఇటు తెలంగాణలో రేవంత్ రెడ్డి మరోసారి సీఎం కావడం వంద శాతం పక్కా అని కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలంతా రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. "తెలంగాణలో మాకు ఇక ఎదురే లేదు, తిరుగే లేదు అన్నట్లు అహంకారంతో వ్యవహరించిన కేసీఆర్‌కు రాష్ట్ర ప్రజలు ఎలాంటి గుణపాఠం చెప్పారో మనమంతా చూశాం. రానున్న రోజుల్లో కేంద్రంలోని బీజేపీ, మోదీ ప్రభుత్వానికి కూడా దేశ ప్రజలు అదే రీతిలో బుద్ధి చెప్పడం ఖాయం" అని అన్నారు. దేశంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను రాహుల్ గాంధీ ఒంటరిగా ఎండగడుతున్నారని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు, అణగారిన వర్గాల బాధితులకు అండగా ఉంటూ పార్లమెంట్‌లో రాహుల్ గళం విప్పుతున్నారని ప్రశంసించారు.

# 100 మంది అంబేడ్కర్లు రావాలి!

మొదటి పేజీ తరువాయి

మినీ స్టేడియాల నిర్మాణానికి, క్రీడా మౌలిక సదుపాయాలకు శ్రీకారం చుట్టగా.. రూ.14.08 కోట్లతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియంలో బాలబాలికల క్రీడా శిక్షణకు వివిధ అకాడమీలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "మీ సోదరుడిగా, ముఖ్యమంత్రిగా మీ రేవంతన్న ఉన్నాడు. మీరు చదువుతారా, ఆటలు ఆడతారా.. మీకేం కావాలన్నా నిమిషాల్లో చేసి పెట్టే బాధ్యత నాది. ఉచిత బ్రేక్‌ఫాస్ట్, లంచ్, స్నాక్స్‌తోపాటు భవిష్యత్తులో విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వమే కల్పిస్తుంది" అని భరోసానిచ్చారు.

**విధ్వంసం నుంచి వికాసానికి..**

గత పదేళ్ల పాలనలో విద్యా శాఖ తీవ్ర విధ్వంసానికి గురైందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. "విధ్వంసమైన విద్యా శాఖను వికాసంవైపు నడిపించాలని నిర్ణయించాం. అందుకే, మేం అధికారంలోకి రాగానే బడ్జెట్‌లో ఏకంగా 8.5 శాతం నిధులను విద్యా శాఖకు కేటాయించాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు కేటాయించాం. దీనిని ప్రభుత్వం 'ఖర్చు'గా కాకుండా 'భవిష్యత్తు పెట్టుబడి'గా చూస్తోంది. ఐటీ, రెవెన్యూ, ఫైనాన్స్ వంటి పెద్ద పోర్ట్‌ఫోలియోలు ఉన్నా.. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందనే నమ్మకంతో విద్యా శాఖను నా వద్దే ఉంచుకుని స్వయంగా పర్యవేక్షిస్తున్నా. గత పదేళ్లుగా హాస్టల్ విద్యార్థుల డైట్ చార్జీలను పట్టించుకోలేదు. మేం రాగానే డైట్ చార్జీలను 40శాతం పెంచాం. 16 ఏళ్లుగా పెంచని కాస్మెటిక్ చార్జీలను ఏకంగా 200శాతం పెంచాం. అంతేనా.. ప్రతి నెలా ఒకటో తేదీనే వీటిని చెల్లించేలా కఠిన ఆదేశాలు జారీ చేశాం. కుల అసమానతలను తొలగించడమే లక్ష్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు విడివిడిగా కాకుండా, అందరూ కలిసి చదువుకునేలా కార్పొరేట్ స్థాయిలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' నిర్మిస్తున్నాం. వచ్చే విద్యా సంవత్సరంనాటికి రాష్ట్రవ్యాప్తంగా 119 స్కూళ్లను దేశానికే రోల్ మోడల్‌గా నిలిచేలా అందుబాటులోకి తెస్తాం" అని వివరించారు.

**ప్రభుత్వ పాఠశాలంటే ఓ భావోద్వేగం**

ప్రభుత్వ పాఠశాల అంటే కేవలం చదువుకునే చోటో, ఉద్యోగం కోసం చేసే ప్రయత్నమో కాదని, ఇది 4 కోట్ల తెలంగాణ ప్రజల భావోద్వేగ బంధమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. "తెలంగాణ కేవలం పరిపాలనా సౌలభ్యం కోసమో, భాషా ప్రయుక్తంగానో ఏర్పడిన రాష్ట్రం కాదు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో వందలాది మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు, ఎంతోమంది కన్నవారి కన్నీటి సాగరంలోంచి ఉద్భవించిన వేదిక. వారి ఆత్మ బలిదానాల వల్లే ఇవాళ మనం ఈ స్థానంలో ఉన్నాం" అంటూ సీఎం భావోద్వేగానికి లోనయ్యారు. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం ఒలింపిక్స్‌లో వెనకబడటం మన ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమన్న సీఎం.. పాలకుల లోపం వల్లే మన బిడ్డలు వెనుకబడ్డారని తప్పుబట్టారు. అందుకే పీపీపీ పద్ధతిలో 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేశామని, రాబోయే ఒలింపిక్స్‌లో తెలంగాణ బిడ్డలు గోల్డ్ మెడల్ సాధించడమే తన కల అని పునరుద్ఘాటించారు.

**ప్రభుత్వ స్కూళ్లలో 'నో అడ్మిషన్' బోర్డులు**

ఇంగ్లిష్ మీడియం విద్యను తమ పిల్లలకు అందించాలనే పేద తల్లిదండ్రుల కలను సాకారం చేసేందుకు నర్సరీ నుంచి 12వ తరగతి (ఇంటర్) వరకు 'తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ'ని రూపొందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. "పైలెట్ ప్రాజెక్ట్‌గా ఇబ్రహీంపట్నం పరిధిలోని ఆరుట్ల మోడల్ స్కూల్‌లో నర్సరీ నుంచి అడ్మిషన్లు ఇచ్చాం. అక్కడ 1,814 సీట్లున్నాయి. కానీ, మరో 1,500 అదనపు దరఖాస్తులు వచ్చాయి. ఇప్పుడు అక్కడ 'నో అడ్మిషన్' బోర్డు పెట్టే పరిస్థితి వచ్చింది" అని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి బోర్డు పెట్టడం ఉపాధ్యాయుల పనితనానికి, నిబద్ధతకు నిదర్శనమన్నారు.

**ఏఐ భూతాన్ని ఎదుర్కొనేలా..**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల వైట్ కాలర్ ఉద్యోగాలు ఊడిపోతున్న తరుణంలో, నైపుణ్యంతో కూడిన బ్లూ కాలర్ ఉద్యోగాల కోసం ఐటీఐలను 'అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ)'గా మార్చామని, అక్కడ చేరే పిల్లలకు నెలకు రూ.2,000 స్టైపెండ్‌గా ఇస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ద్వారా వృత్తి నైపుణ్యాలు అందిస్తున్నామని, ఇంగ్లిష్ మాత్రమే కాకుండా జర్మన్, జపనీస్, సౌత్ కొరియన్ భాషలు నేర్పుతున్నామని, వాటిని అందిపుచ్చుకుని గ్లోబల్ ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలకు సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, శాంతను నారాయణ్, అజయ్ బంగా వంటి మన సీఈఓలు ఉంటే సరిపోదని, మనమే యజమానులం కావాలని, తెలంగాణ నుంచి యూనికార్న్ కంపెనీలు రావాలని ఆకాంక్షించారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో రీసెర్చ్ ఫండింగ్ కోసం గూగుల్ సంస్థతో ఒప్పందాలు చేసుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజరుద్దీన్, ప్రొఫెసర్ కోదండరాం, సీనియర్ నేత కేశవరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఫోన్‌కన్నా
# పుస్తకమే మిన్న

మొదటి పేజీ తరువాయి

శాస్త్రవేత్తలు, న్యాయమూర్తులు, ప్రజాప్రతినిధులు కావాలన్నారు. ఒక విద్యార్థిపై పెట్టిన ప్రతి రూపాయి రాష్ట్ర భవిష్యత్తుపై పెట్టిన పెట్టుబడిగా ప్రభుత్వం భావిస్తోందన్నారు. గురుకుల విద్యార్థులే తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లని పేర్కొన్నారు. తమ లక్ష్యం కేవలం ఉద్యోగాలు పొందే విద్యార్థులను తయారు చేయడం కాదని, సమాజానికి మార్గదర్శకులయ్యే నాయకులను, దేశాభివృద్ధికి తోడ్పడే పౌరులను తీర్చిదిద్దడమేనన్నారు.

# రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎంపీ చామల....

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా గాంధీ భవన్ లో జరిగిన జాబ్ మేళా మరియు రక్తదాన శిబిరం కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు భువనగిరి కాంగ్రెస్ నాయకులు పోత్నాక్ ప్రమోద్ కుమార్, అతహర్, పడిగేల ప్రదీప్, పిట్టల బాలరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన గాంధీ కుటుంబం నుండి వచ్చిన




రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా పాద యాత్ర చేసి రైతులు, కార్మికులు, నిరుద్యోగుల యువత ను కలుస్తూ వారికి అండగా ఉంటున్నారని తెలిపారు. పార్లమెంట్లో ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా గొంతుకగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రత్యేకంగా విద్యార్థులు, నిరుద్యోగుల తరపున పోరాడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. నీట్ ప్రశ్న పత్రం లేకేజి వలన ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే వారికి అండగా నిలుస్తూ విద్యార్థుల తరపున గళం ఎత్తిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కోఆర్డినేటర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అతహర్, పాడుగేల ప్రదీప్, పిట్టల బాల్ రాజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య పై ఆసత్య ఆరోపణలు చేస్తే ఖబర్ధార్....

**ఆగ్రహం వ్యక్తం చేసిన రాజపేట మండల కురుమ సంఘం నాయకులు....**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కోకాపేటలోని దొడ్డి కొమరయ్య భవనం లీజు వ్యవహారంలో ముడుపులు అందాయని చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ కర్రె వెంకటయ్య తన వైఖరిని మార్చుకోవాలని శుక్రవారం రాజపేట మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.... నిరాధారమైన ఆరోపణలు చేస్తూ జాతి వైరాన్ని సృష్టించి రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్న కర్రే



వెంకటయ్యకు కురుమ సమాజం తగిన బుద్ధి చెబుతుందన్నారు. గొంగిడి దంపతుల మెప్పుకోసం వికృత ఉపన్యాసాలు చేయడం తగదన్నారు. బడుగుల నేతగా బీర్ల ఐలయ్యకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్న గోంగిడి దంపతులకు, కల్లూరి రామచంద్రారెడ్డిలకు ఆలేరు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. బడుగు వర్గాల నేతపై ఇటువంటి వ్యక్తిగత దూషణలకు పాల్పడితే రాబోయే కాలంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి సుధాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలే సుమలత ఉప్పలయ్య, కురుమ సంఘం మండల నాయకులు ఎమ్మ నాగరాజు, బైర పాండు, బాల్ద శ్రీకాంత్, కోరే మల్లేశం, కాకల్ల భరత్, పోసుగొండ మధు, కాకళ్ళ పెద్దోళ్ళ మల్లేషశీ, చిగుళ్ల బాబు, తదితరులు పాల్గొన్నారు

# అన్నీ తానై, ఆదర్శంగా నిలిచిన తహసిల్దార్ వల్లపు ప్రదీప్.....

**ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూర్తి సహాయ సహకారాలతోనే పూర్తి ధాన్యం కొనుగోలు....**

**నిరంతర పర్యవేక్షణతో పూర్తి ధాన్యం బస్తాలు కొనుగోలు.....**

**రాజపేట మండలంలో 5.50 లక్షలకు పైగా ధాన్యం బస్తాలు కొనుగోలు...**

**కృతజ్ఞతతో చేతులెత్తి దండం పెడుతున్న అన్నదాతలు.....**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : జిల్లా కలెక్టర్ ఇతర అధికారుల ఆదేశాలను పూర్తిగా పాటిస్తూ, ఆరుగాలం శ్రమించి పండించిన రైతుల ధాన్యం సకాలంలో కొనుగోలు చేసే విధంగా రెండు నెలల నుండి రాజపేట తహసిల్దార్ వల్లపు ప్రదీప్ చేసిన కృషి పట్టుదల ఆదర్శనీయంగా ఉంది. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూర్తి సహాయ సహకారాలు, హరికృష్ణ, ట్రాన్స్పోర్ట్ అధికారి, రేణికుంట పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, సెక్రటరీ సిలివేరు శేఖర్ గౌడ్ ల సహకారంతో మండలంలోని 20 ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి 5.50 లక్షలకు పైగా బస్తాల ధాన్యం 80 సార్లు కేంద్రాల వద్దకు వెళ్లి ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఏప్రిల్ 14వ తేదీన రాజపేట మండలంలో ధాన్యం



కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా రెండు నెలలపాటు రికార్డ్ స్థాయిలో 5.5 లక్షలకు పైగా ధాన్యం బస్తాలు ప్రభుత్వం కొనుగోలు చేసింది. మండలంలో 14 ఐకెపి, ఆరు మహిళా సమభవన సంఘాలు కొనుగోలు కేంద్రాలను నిర్వహించి రైతుల నుండి ధాన్యం సేకరించింది. గత ఏడాది రెండు లక్షల బస్తాలు ఈ సీజన్లో రెండున్నర లక్షల బస్తాల ధాన్యం పంట వస్తుందని వ్యవసాయ శాఖ అధికారుల నివేదికలు తెలుపగా అందుకు భిన్నంగా ఆరు లక్షల కు పైగా బస్తాల ధాన్యం పంట పండింది. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో రాజపేట మండలంలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు అయింది. 14 ఐకేపీ కేంద్రాల నుండి 4,29,433 బస్తాల ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేయగా, ఆరు కొనుగోలు కేంద్రాల నుండి మహిళా సంఘాల ద్వారా 1,33,484 బస్తాల ధాన్యం సేకరించారు. హమాలీల సమస్య, పలు ఇబ్బందుల వల్ల రైతులు భయాందోళనకు గురైనప్పటికీ తాసిల్దార్ మాత్రం నిత్యం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ధాన్యం పూర్తి కొనుగోలు అయ్యేవరకు విశ్రమించకుండా కష్టపడ్డారు. ఇండ్ల సర్వే, సర్ ప్రోగ్రాం, రిజిస్ట్రేషన్లు, ధ్రువీకరణ పత్రాల పంపిణీ, భూతగాధాల పరిశీలన, సాదా బైనమా దరఖాస్తుల పరిశీలన, అక్రమ ఇసుక రవాణా పై పూర్తిస్థాయిలో నిఘా, ఉన్నతాధికారుల ఆదేశాలు అమలు చేయడం లాంటి కార్యక్రమాలతో పాటు అతి ముఖ్యమైన ధాన్యం కొనుగోలు తాసిల్దార్ చూపిన శ్రద్ధ అమోఘం. ముఖ్యంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకొని హమాలీల సమస్య ముఖ్యంగా రామాజీపేట గోదాం ఏర్పాటు చేయడంతో సమస్య సులువుగా మారింది. ఏది ఏమైనా అరుగాలం శ్రమించి పండించిన ధాన్యం విక్రయించేందుకు తాసిల్దార్ రైతులకు అందించిన సహకారం మరువలేనిదని అన్ని పార్టీల నాయకులు అభినందిస్తున్నారు. కాగా సుమారు 100 మంది రైతులు తాము చేసిన సేద్యం కంటే తక్కువ సేద్యం చేసినట్లు వ్యవసాయ అధికారులు నమోదు చేయడంతో పండించిన ధాన్యం పంట విక్రయించేందుకు బిల్లుల కోసం నానా తంటాలు పడుతూ అధికారులపై దుమ్మెత్తిపోస్తున్నారు.

# మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి

**కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలి.**

**మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం.**

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సాయిలు.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, నారాయణ ఖేడ్ :**

సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ సమస్యల పరిష్కారానికి కనీస వేతనం 26వేల వేతనాలు, కాంట్రాక్ట్ కార్మికుల పర్మనెంట్ చేయాలని రెండవ రోజు రీలే దీక్షలు పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ కి డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చి నిమ్మరసం తాగి దీక్షలు విరమించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సాయిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని రెండో పిఆర్సి అమలు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26,000 వేతనం ఇవ్వాలని కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని మున్సిపల్ పరిధిలో పనిచేసే కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇళ్ల స్థలాలు




ఇవ్వాలని పని ప్రదేశాల్లో ఏమైనా జరిగితే సమత బీమా అమలు చేయాలి కార్మికుడు చనిపోతే మట్టి ఖర్చులు 30000 ఇవ్వాలి. పట్టణ విస్తీర్ణంకు అనుకూలంగా కార్మికుల సంఖ్య పెంచాలి ప్రస్తుతం ఇతర మున్సిపాలిటీలో డ్రైవర్లకు 19500 వేతనం చెల్లిస్తున్నారు నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కూడా అదే వేతనం ఇవ్వాలి. మహిళా కార్మికులకు ప్రతినెల ఐదు రోజుల సెలవులు ఇవ్వాలి. మరియు ప్రతి కార్మికులకు ఆదివారం పండగ సమయంలో సెలవులు కేటాయించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము మున్సిపల్ కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని లేని ఎడలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కమిషనర్ మేడం మా పరిధిలో పరిష్కారం చేయవలసిన సమస్యల్ని పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏరియా కార్యదర్శి ఎన్ రమేష్ మున్సిపల్ యూనియన్ కార్మిక సిబ్బంది శ్రీనివాస్ శ్రీనివాస్ గౌడ్ కుమార్ రవి శ్రావణ్ సురేష్ దిలీప్ అంబయ్య రమేష్ దాస్ మదన్ కృష్ణ ప్రవీణ్ ఏసు రాజు ప్రవీణ్ బాలప్ప చంద్రకళ శకుంతల సాయమ్మ సిద్ధమ్మ బేబీ సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా పాలసోసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్....



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట పాల సొసైటీ చైర్మన్ గా సంధిల భాస్కర్ గౌడ్ రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన ఎన్నికల్లో డైరెక్టర్లు భాస్కర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని చేనేత శాలవాతో సత్కరించి అభినందించారు. అన్ని పార్టీల నాయకులు భాస్కర్ ను అభినందించారు

# మదర్ డైరీ రైతుల సంక్షేమమే లక్ష్యం : సందిల భాస్కర్ గౌడ్





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** మదర్ డైరీ రైతుల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించనున్నట్లు డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం రాజపేట పాల సొసైటీలో ఎన్నికలు జరుగగా ఎన్నికల అధికారి రామచంద్ర రెడ్డి నిర్వహించారు. చైర్మన్ గా సందిల భాస్కర్ గౌడ్ వరుసగా 2వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు డైరెక్టర్లుగా దోమల లక్ష్మణ్, ఎర్రగోకుల పోషమ్మ, రేగు కనకయ్య, చింతల సత్తయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, రాజపేట సర్పంచ్ కోయ మధు, మాజీ చైర్మన్లు దోమల బాల పోశయ్య, సట్టు తిరుమలేష్, చల్మలపల్లి లక్ష్మణ్, దాచేపల్లి రాజు, కాకల్ల ఉపేందర్, గాండ్ల నర్సింగరావు, బేడిద నర్సిములు, డైరెక్టర్లు చల్మలపల్లి నాగరాజు, సిగుల్ల సిద్ధులు, బిల్లకుదురు కృష్ణ, అమ్మాపురం పద్మ, రేగు అనిల్ కుమార్, మాజీ డైరెక్టర్లు పాడి రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు. భాస్కర్ గౌడ్ నూతన డైరెక్టర్లను సన్మానించారు.

# సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఓకే



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, తెలంగాణ బ్యూరో:** రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవనం లో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. బాపూఘాట్ ను గాంధీ సరోవర్ ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి చేసేందుకు రక్షణ శాఖకు చెందిన భూముల్లో నిర్మాణాలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఓకే చెప్పింది. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిఫెన్స్ ఎస్టేట్స్‌లకు ఆదేశాలు జారీ చేసింది. లంగర్ హౌజ్‌లోని బాపూఘాట్‌ను గాంధీ సరోవర్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేసేందుకు గోల్కొండ ఆర్టిలరీ సెంటర్‌కు చెందిన 83.814 ఎకరాల రక్షణ మంత్రిత్వ శాఖ భూమిలో ఈక్వల్ వాల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (సమాన విలువ మౌలిక సదుపాయాలు) ప్రాతిపదికన నిర్మాణాలు చేసేందుకు అనుమతించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ మంత్రిత్వ శాఖ, భారత ఆర్మీకి కృతజ్ఞతలు తెలిపారు. మూసీ పునరుజ్జీవనంలో ఈ పరిణామం కీలకంగా నిలిచిపోతుందని కొనియాడారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిల్ కిట్ల పంపిణీ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, నారాయణఖేడ్:** ప్రజా గొంతుకై నిలిచిన నాయకుడు, రాజ్యాంగ రక్షణే శ్వాసగా సాగుతున్న ప్రజా పంథా.. అడుగుడుగునా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న మా జన హృదయ విజేత నిజాయితీ, ధైర్యమే ఆయుధాలుగా ఎంతటి అడ్డంకులు ఎదురైనా ప్రజల కోసం నిలబడే నిజమైన ప్రజా నాయకుడు "ద్వేషపు మార్కెట్లో ప్రేమ దుకాణాన్ని తెరిచి (మొహబ్బత్ కీ దుకాన్), దేశాన్ని ఐక్యత వైపు నడిపిస్తున్న నిగర్వి." ప్రజా సంక్షేమం కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషి, అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకం. కాంగ్రెస్ అగ్రనేత, మా నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని, శుక్రవారం నాడు హఫీజ్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ నాయకులు



గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గౌతమ్ గౌడ్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థి - విద్యార్థినులకు ఉచితంగా పుస్తకాలు, పెన్సిల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ... దేశ ప్రజల సంక్షేమం కోసం, ప్రజాస్వామ్య రక్షణ కోసం రాహుల్ గాంధీ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ని దేశ ప్రధానమంత్రిగా చూడాలన్నదే తమ ఆకాంక్ష అని ఆయన ఈ సందర్భంగా వ్యక్తపరిచారు. దేశ భవిష్యత్తును మార్చగలిగే నాయకత్వం ఒక్క రాహుల్ గాంధీ కే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు జమీర్ (లిమ్రా), జ్ఞానేశ్వర్, వీరేందర్, గోపి, సుధీష్, జహీర్, రాము, ఇమ్రాన్, వికాస్ మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రీన్ భద్రాద్రి నూతన కార్యవర్గం ఘనంగా ఎన్నిక

### భద్రాచలాన్ని హరితవనంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**హైదరాబాద్ పల్స్ న్యూస్,జూన్ 19, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న గ్రీన్ భద్రాద్రి సంస్థ 14వ నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఎన్నుకుంది. సంస్థ అధ్యక్షుడిగా ఆర్. రామకృష్ణారెడ్డి, కార్యదర్శిగా భుక్యా రంజిత్ నాయక్, కోశాధికారిగా ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ కృష్ణ ప్రసాద్, వీరయ్య, మహిళా విభాగం జాయింట్ కార్యదర్శిగా లక్ష్మీ సావిత్రి, పీఆర్‌ఓగా సంపత్, లీగల్ అడ్వైజర్‌గా రామరాజు తిరుమలరావు నియమితులయ్యారు. హార్టికల్చర్ అడ్వైజర్లుగా లయన్స్ డాక్టర్ గొల్ల భూపతిరావు, కామిశెట్టి కృష్ణ (పార్క్ కృష్ణ) బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. గౌరవ అతిథులుగా భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణదొర, పట్టణ ప్రముఖులు యోగి సూర్యనారాయణ, పాకాల దుర్గాప్రసాద్, భగవాన్ స్వీట్స్ అధినేత శంకర్, పల్లంటి దేశప్ప, క్వెస్ట్ రాజారెడ్డి, చిట్టి లలిత, డాక్టర్ గొల్ల భూపతిరావు, ఉమాశంకర్ నాయుడు, పార్క్ కృష్ణార్జునరావు, బొలిశెట్టి రంగారావు, చింతిరియాల రవికుమార్, పరమి సోమశేఖర్, సోమరులు శ్రీనివాసరావు, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం పుణ్యక్షేత్రం మాత్రమే కాకుండా పచ్చదనానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. యువ నాయకత్వంతో ఏర్పడిన గ్రీన్ భద్రాద్రి నూతన కార్యవర్గం భద్రాచలాన్ని మరింత హరితవనంగా తీర్చిదిద్దాలని సూచించారు. పట్టణ ప్రముఖులు యోగి సూర్యనారాయణ మాట్లాడుతూ సమాజ సేవతో పాటు పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ భద్రాద్రి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ద్వారా నిజమైన పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భగవాన్ స్వీట్స్ అధినేత శంకర్ మాట్లాడుతూ భద్రాచలం వంటి పవిత్ర క్షేత్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు గ్రీన్ భద్రాద్రి చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. సంస్థ చేపట్టే ప్రతి కార్యక్రమానికి తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం నూతన అధ్యక్షుడు ఆర్. రామకృష్ణారెడ్డి, కార్యదర్శి భుక్యా రంజిత్ నాయక్, కోశాధికారి ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ



2026-27 సంవత్సరాన్ని భద్రాచలం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించుకునే విధంగా భారీ ఎత్తున వృక్షారోపణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజల సహకారంతో వేలాది మొక్కలు నాటి భద్రాచలాన్ని మరింత పచ్చదనంతో నింపేందుకు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి పుణ్యక్షేత్రంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని, అలాంటి పవిత్ర క్షేత్రంలో పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే మహోన్నత వృక్షారోపణ కార్యక్రమాలను విజయవంతం చేయడం తమ ప్రధాన లక్ష్యమని నూతన కార్యవర్గం పేర్కొంది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి గ్రీన్ భద్రాద్రిని ప్రజలకు మరింత చేరువ చేస్తామని సభ్యులు తెలిపారు.

# డ్రాగన్‌కు కౌంటర్.. 1.5 లక్షల కోట్లతో భారత్ మెగా ప్రాజెక్ట్!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, సెంట్రల్ డెస్క్:** చైనా తన భూభాగంలో, ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దుకు కేవలం 50 కిలోమీటర్ల దూరంలో టిబెట్‌లోని యార్లంగ్ త్సాంగ్‌పో నదిపై ప్రపంచంలోనే అత్యంత భారీ జలవిద్యుత్ ప్రాజెక్టును నిర్మిస్తోంది. మన దేశంలో బ్రహ్మపుత్రగా ప్రసిద్ధి చెందిన ఈ నదిపై చైనా ప్రారంభించిన ఈ రికార్డు స్థాయి నిర్మాణ పనులు వ్యూహాత్మకంగా భారత్‌కు ఓ పెద్ద భద్రతా పరమైన , పర్యావరణ పరమైన సవాలుగా మారాయి.ఎగువన చైనా నిర్మిస్తున్న ఈ భారీ ఆనకట్ట వల్ల భారత దేశంలోని ఈశాన్య రాష్ట్రాలకు తీవ్ర నీటి కొరత ఏర్పడటంతో పాటు, అకస్మాత్తుగా వరదలు ముంచెత్తే ప్రమాదం కూడా ఉంది. ఈ ఊహించని వ్యూహాత్మక సవాలును ధీటుగా ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం కూడా సిద్ధమైంది. ఇందులో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని సియాంగ్(బ్రహ్మపుత్ర) నదిపై భారత్ ఓ ప్రతిష్టాత్మక బహుళార్థసాధక ప్రాజెక్టును వేగవంతం చేస్తోంది.

**సియాంగ్ ప్రాజెక్ట్ వ్యూహాత్మక ప్రాధాన్యత**

నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించబోయే ఈ సియాంగ్ ప్రాజెక్ట్ పూర్తయితే భారతదేశంలోనే అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుగా సరికొత్త రికార్డు సృష్టిస్తుంది. దీని ద్వారా ఏటా దాదాపు 47 బిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని అంచనా వేస్తున్నారు. సుమారు 1.5 లక్షల కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో నిర్మించే ఈ ఆనకట్ట కేవలం రికార్డు విద్యుత్ ఉత్పత్తి కోసమే కాకుండా, దిగువ ప్రాంతాలలో వరదలను సమర్థవంతంగా నియంత్రించడానికి ఉపయోగపడుతుంది.సామర్థ్యం పరంగా చైనా నిర్మిస్తున్న మెదోగ్ జలవిద్యుత్ ప్రాజెక్ట్ దాదాపు 60 వేల మెగావాట్ల సామర్థ్యంతో ఇప్పటికే నిర్మాణ దశకు చేరుకుంది. దానికి భిన్నంగా భారత్ తలపెట్టిన ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రాథమిక అధ్యయన, సర్వే దశలోనే కొనసాగుతోంది. చైనా ప్రాజెక్ట్‌తో పోల్చితే మనది పరిమాణంలో చిన్నదైనప్పటికీ.. దేశ జలవనరుల భద్రతను కాపాడటంలో ఇది ఒక కీలకమైన రక్షణ కవచంగా నిలుస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

**పర్యావరణం, తీవ్ర ప్రభావాలు**

టిబెట్ హిమానీనదాలలో పుట్టే యార్లంగ్ త్సాంగ్‌పో నది మన దేశంలోకి మొదట సియాంగ్ నదిగా ప్రవేశించి, ఆ తర్వాత అస్సాంలో బ్రహ్మపుత్రగా రూపాంతరం చెందుతుంది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం రాష్ట్రాలలోని కోట్లాది మంది ప్రజల తాగునీరు, వ్యవసాయ సాగు, జీవనోపాధి ఈ నదీ జలాలపైనే పూర్తిగా ఆధారపడి ఉన్నాయి. ఎగువన



చైనా నిర్మిస్తున్న ఈ నూతన ఆనకట్ట వల్ల సహజ జల ప్రవాహం మారిపోయి పర్యావరణ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉంది.ఈ దేశీయ జల రక్షణ అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందిస్తూ, బ్రహ్మపుత్ర బేసిన్‌లో చైనా తీసుకుంటున్న ప్రతి చర్యను నిశితంగా గమనిస్తున్నట్లు లోక్‌సభలో వెల్లడించింది. సరిహద్దు దిగువ ప్రాంత ప్రజల భద్రత మరియు జీవనోపాధిని కాపాడటానికి ప్రాధాన్యత ఇస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. సరిహద్దు వివాదాల మధ్య చైనాతో సమాచార మార్పిడి కోసం డిమాండ్ చేస్తూనే, దేశీయంగా వ్యూహాత్మక ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా భారత ప్రభుత్వం తన జల సార్వభౌమత్వాన్ని నిలబెట్టుకోవాలని చూస్తోంది.

# *హిజాబ్ లేకుండా పాట పాడినందుకు దారుణమైన శిక్ష..!*

***హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19 :***
*ఇరాన్‌లో ప్రముఖ గాయని పరాస్టూ అహ్మదీ హిజాబ్ ధరించకపోవడంతో ఊహించని శిక్షను ఎదుర్కోవాల్సి వస్తోంది. హిజాబ్ లేకుండా పాట పాడినందుకు పరాస్టూ అహ్మదీకి దారుణమైన శిక్ష విధించింది ఇరాన్ క్రిమినల్ కోర్టు. 2024 నాటి కేసులో తీర్పునిచ్చింది. యూట్యూబ్‌లో లైవ్‌లో హిజాబ్ లేకుండా పాట పాడినందుకు 74 కొరడా దెబ్బల శిక్ష విధించారు. ఈ ఆమె పాట పాడిన వీడియో యూట్యూబ్‌లో అప్‌లోడ్ అవ్వగానే లక్షలాది వ్యూస్ వచ్చాయి. ఆమె చేసిన పనికి అప్పట్లోనే ఆమెను అరెస్టు చేశారు. ఇరాన్ లో తప్పనిసరిగా హిజాబ్ ధరించాలనే నిబంధన ఉంది. దాంతో పరస్టూ తన వీడియో అప్‌లోడ్ చేసిన కొద్దిసేపటికే అరెస్టు చేసి, అధికారికంగా కేసు నమోదు చేశారు. ఇప్పుడు 74 కొరడా దెబ్బల శిక్ష విధించారు.*



## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహం ముందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక ఫ్లెక్సీ ఏర్పాటు చేసి, మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మిగతా జిల్లా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల, జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సట్టు తిరుమలేష్ ను అభినందించిన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ను మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ బూత్ లెవెల్ కార్యకర్తలకు "సర్" పై అవగాహన కల్పించే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి తిరుమలేష్ ను ప్రశంసించారు. తిరుమలేష్ రాజపేట మండలంలో పార్టీ అభివృద్ధి కోసం, ప్రజల సమస్యల పరిష్కారంకై, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ చేస్తున్న కృషి, అందరినీ కలుపుకుపోతూ చేపడుతున్న కార్యక్రమాలను, మండల అధ్యక్ష పదవికి పూర్తి న్యాయం చేస్తూ అధికార పార్టీ అక్రమాలను ఎదుర్కొంటూ పార్టీ అభిమానులకు అండగా నిలుస్తున్నాడని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వేదిక పైన పరిచయం సమయంలో వివరించగా జగదీశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తూ " శభాష్ తిరుమలేష్" అని కితాబిచ్చారు. ఈ సందర్భంగా తిరుమలేష్ సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పెద్దల సహకారంతో ముందుకు వెళతానని రాజపేట మండలంలో రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రతినిధులు కార్యకర్తల సహకారం ప్రోత్సాహం ఎంతో ఉందని తిరుమలేష్ తెలిపారు.

## డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యక్తిత్వ హననం సిగ్గుచేటు

### వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**



సీఎం రేవంత్ రెడ్డి ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై బాడీ షేమింగ్ చేస్తూ"చదువుకున్న ఒకాయన గుండు కొట్టుకుంటే ఉన్న మతి పోయిందని" హేళనగా మాట్లాడడం అనేది వారి అసహనాన్ని తెలియజేస్తోందని బిఆర్ఎస్ నాయకులు కే.వి రమణ విమర్శించారు. గురుకుల విద్యావ్యవస్థ నుండి పేద విద్యార్థులను ఎవరెస్ట్ శిఖరం ఎక్కించిన విద్యావేత్త, లక్షలాదిమంది పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్య ఉపాధి అవకాశాలు అందించడం లో కీలకపాత్ర పోషించారని దేశభద్రతలలో విశిష్ట సేవలు అందించిన ఐపీఎస్ అధికారి మాజీ ఎడిషనల్ డీజీపీ వీఆర్ఎస్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై సీఎం రేవంత్ రెడ్డి సంస్కారహీనంగా మాట్లాడడం సిగ్గుచేటని విమర్శిస్తూ తక్షణం ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని పేర్కొంటూ వారి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

## ఎస్పి ని కలిసి పుట్టిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యర్ల సతీష్ యాదవ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి, ఐఎఎస్ అక్షాంశ్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ముఖ్యర్ల సతీష్ యాదవ్ అద్వరయంలో కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి యాదాద్రి శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు పుట్ట వీరేశం, నక్కల చిరంజీవి, చేగురల లింగం, లింగుస్వామి, గుండబోయిన సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పి కి పుట్టిన శుభాకాంక్షలు తెలిపిన చైర్ పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి, ఐఎఎస్ అక్షాంశ్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి, పిసిసి డెలిగెట్ తంగేళ్లపల్లి రవికుమార్

# ఈఓ శేషిధర్ గుప్తకు ఘన సన్మానం.. నూతన ఈఓ దేవనాధంకు ఘన స్వాగతం

### శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈఓ బదిలీలు


**అమీన్పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19 :** శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానం ఈఓగా విధులు నిర్వహించిన శేషిధర్ గుప్త బదిలీ కావడంతో, వారి స్థానంలో పలుగు పోశమ్మ దేవస్థానం ఈఓ దేవనాధం నూతన ఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈఓ శేషిధర్ గుప్త గారిని ఘనంగా సన్మానించారు. ఆయన పదవీకాలంలో ఆలయ అభివృద్ధికి చేసిన విశేష కృషిని కమిటీ సభ్యులు కొనియాడుతూ, శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన ఈఓగా బాధ్యతలు స్వీకరించిన దేవనాధం కు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి, శాలువా కప్పి సత్కరించారు. ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేసి, భక్తులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, ఈఓ శేషిధర్ గుప్త తమ పదవీకాలంలో ఆలయ అభివృద్ధికి విశేష సేవలు అందించి మంచి గుర్తింపు తెచ్చారని ప్రశంసించారు. అలాగే నూతన ఈఓ దేవనాధం నాయకత్వంలో కూడా ఆలయం మరింత అభివృద్ధి చెందడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సారపాక పారిశ్రామిక ప్రాంతంలో వన మహోత్సవం

### సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ ఆధ్వర్యంలో

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
ప్రతి మనిషి దైనందన జీవితంలో భాగంగా ఎటువంటి రుగ్మతలు దరిచేరనీయకుండా ఉండాలంటే పర్యావరణం పచ్చధనం పరిశుభ్రంగా ఉండాలంటే తప్పనిసరిగా పర్యావరణాన్ని కాపాడుకొనుటకు విరివిగా ప్రజలకు ఉపయోగపడే వివిధ రకాల మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకుంటే వాతావరణం ఆహ్లాదకరంగా ఉండి ఎటువంటి అనారోగ్యాలు దరి చేరవని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు తన చాంబర్లో ఫారెస్ట్, ఐ టి సి, ఎం ఎన్ ఆర్ ఏ జి ఎస్ గ్రామ పంచాయతీ అధికారులతో కలిసి సారపాక గ్రామపంచాయతీలో లక్షల మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించడానికి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో పర్యావరణం కలుషితం కాకుండా సారపాక గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో వనమహోత్సవంలో భాగంగా సంవత్సరానికి 25 వేల



మొక్కలు చొప్పున నాలుగు సంవత్సరాలకు లక్ష మొక్కలు సారపాక లోని ప్రజలు ఎక్కువగా సంచరించే ఖాళీ ప్రదేశాలలో గోదావరి పరివాహక ప్రాంతాలలో ముఖ్యమైన కూడళ్లలో ప్రజలకు ఉపయోగపడే కార్బన్డయాక్సైడ్ ను పీల్చుకొని ఆక్సిజన్ అందించే మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకునే విధంగా సంబంధిత అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ముఖ్యంగా గానుగ, వేప, చింత, జామ, నేరేడు చెట్లతోపాటు వివిధ రకాల పండ్లకు సంబంధించిన మొక్కలను నాటాలని అన్నారు. లక్ష మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను పగడ్బందీగా తీసుకోవడానికి ఫారెస్ట్, ఐటిసి, ఎంఆర్ఇజిఎస్ అధికారులు గ్రామపంచాయతీ వారికి వివిధ రకాలు మొక్కలు అందించి వాటిని క్రమమైన పద్ధతిలో నాటించి ఈ కార్యక్రమం దిగ్విజయంగా విజయవంతం అవ్వడానికి సహకరించాలని ఆయన అన్నారు. అలాగే ఈ వన మహోత్సవం కార్యక్రమంలో ప్రజలను కూడా భాగస్వామ్యం చేసి గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలలో మనకు ప్రాణవాయువును ప్రసాదించే చెట్లను నాటి వాటిని సక్రమంగా పెంచి వాతావరణం కలుషితం కాకుండా చూడాలని అన్నారు. చెట్లను పెంచడం వలన పరిసరాలు శుభ్రంగా ఉండి మనకు ఎటువంటి అనారోగ్యాలు దరిచేరవని అందుకుప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ప్రాణవాయువు ఇచ్చే మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందని, మానవాళి అంతా ఆరోగ్యంగా ఉండాలంటే మన చుట్టూ ఉన్న పరిసరాలు పచ్చదనంతో కళకళలాడాలని, అందుకు తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, సారపాక సర్పంచ్ కిషోర్ శివరామ నాయక్, ఫారెస్ట్ డిఆర్ఓ ధారావత్ కృష్ణ, ఐటిసి డిప్యూటీ జిఎం విశ్వనాథం, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ పుట్టిన రోజునే రైతు డిక్లరేషన్‌కు బొంద పెట్టారు: హరీశ్‌రావు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, తెలంగాణ బ్యూరో:**
రాహుల్ గాంధీ జన్మదినం రోజే కాంగ్రెస్ 'రైతు డిక్లరేషన్'ను బొంద పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు విమర్శించారు. వరంగల్‌లో రాహుల్ గాంధీ ప్రకటించిన డిక్లరేషన్‌లో అన్ని పంటలకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పారన్నారు. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి బోనస్ లేదు, అన్ని పంటలను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరకు కూడా కొనుగోలు చేయదని చెప్పడం సిగ్గుచేటన్నారు. కేంద్రం ఏ పంట కొనమంటే ఆ పంట, ఎంత కొనమంటే అంతే కొంటామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం దుర్మార్గమని మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలు గతంలో మాట్లాడుతూ ఎంతైనా వడ్లు పండించండి, పండించిందంతా మేమే కొంటాం అని రైతులను నమ్మించారు. నిన్న కేబినెట్ మీటింగ్ తర్వాత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేపర్ మీద రాసుకొచ్చినదాన్ని జాగ్రత్తగా చదివి వినిపిస్తూ.. కేంద్రం మద్దతు ధర నిర్ణయించిన పంటలు ఎంత కొనమంటే, ఏది కొనమంటే అంతే కొంటామని చెప్పారు. ఇది పేపర్ల కేబినెట్ కాదు.. ఇది 'ఫెయిత్‌లెస్' కేబినెట్. రైతుల పట్ల ఏమాత్రం విశ్వాసం, నమ్మకం లేని విశ్వాస ఘాతకమైన కేబినెట్ అని ఆయన మండిపడ్డారు. ఎన్నికల ముందు చివరి గింజ వరకూ కొంటాం, రూ. 500 బోనస్ ఇస్తాం అని నమ్మించి, ఇప్పుడు బోనస్ లేదు, పంటలు కొనం అని కాంగ్రెస్ ప్రకటించడం రైతులను దారుణంగా మోసం చేయడమే. ఈ నిర్ణయానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో తన బాధ్యతల నుండి పూర్తిగా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్రం కొన్నా, కొనకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే అన్ని పంటలూ కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక నిర్ణయాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. వెంటనే ఈ నిర్ణయాన్ని బేషరతుగా ఉపసంహరించుకోవాలని రాష్ట్ర రైతాంగం పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు అన్నారు. ఉత్తమ్ మాటల ప్రకారం కేంద్ర ప్రభుత్వం జొన్నలు, మక్కలు కొనదు. అంటే వచ్చే వానాకాలం నుంచి రాష్ట్ర ప్రభుత్వం కూడా మక్కలు, జొన్నలు కొనమని చేతులెత్తేసినట్టే. కానీ కేసీఆర్ ప్రభుత్వం మక్కలు, జొన్నలు కొని అండగా నిలిచింది. పప్పు దినుసులు, నూనె విత్తనాలైన కందులు, పెసలు, శనగలు, సన్‌ఫ్లవర్ లాంటి పంటలను కేంద్రం కేవలం 25 శాతం మాత్రమే కొనుగోలు చేస్తుంది. ఒక రైతుకు ఎకరాకు 12 క్వింటాళ్ల కందులు పండితే, అందులో మీరు 2.5 క్వింటాళ్లు కొని, మిగతా 9.5 క్వింటాళ్లను రైతు బయట మార్కెట్లో అమ్ముకోవాలా? పెసర్లు ఎకరాకు 6 క్వింటాళ్లు వస్తే కేవలం 2 క్వింటాళ్లు కొని మిగతాది రైతు బయట అమ్ముకోవాలా? సన్‌ఫ్లవర్ ఎకరాకు 8-10 క్వింటాళ్లు వస్తే రెండు మూడు క్వింటాళ్లు కొని మిగతావి బయట అమ్ముకోమంటావా? రైతుల కష్టాన్ని దళారుల పాలు చేయాలని చూస్తున్నావా రేవంత్ రెడ్డి? అని హరీశ్ ప్రశ్నించారు.

**తడి గుడ్డతో గొంతు కోశారు..**

మన దగ్గర వరి విపరీతంగా పండుతుంది. 2021-22 లో కేసీఆర్ గారి హయాంలో రికార్డు స్థాయిలో 92 లక్షల టన్నులు పండితే, కేంద్రం కొనకపోయినా ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి కొనుగోలు చేసింది. ఈ సంవత్సరం కేంద్రం 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొంటామని ప్రకటించింది. అంటే వచ్చే సంవత్సరం నువ్వు అంతే కొని వదిలేస్తావా? రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను తడిగుడ్డతో గొంతు కోసి దారుణంగా మోసం చేసింది. మీకు కనీసం కాసింత రైతుల పట్ల ప్రేమ ఉన్నా, మీరు నిజమైన రైతు బిడ్డ అయితే తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని మాజీ మంత్రి ప్రకటించారు. యూరియా విషయంలో అటు కేంద్రంలోని బీజేపీ, ఇటు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ఎకరాకు రెండు యూరియా బస్తాలే ఇస్తామని కొత్తగా యాప్ పెట్టి, సర్క్యులర్ జారీ చేసి ఆ రెండు బస్తాల కోసం రైతులను అష్టకష్టాలు పెడుతున్నారు. కనీసం యూరియా సక్రమంగా ఇచ్చే తెలివి కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులంటే ఎందుకింత చిన్నచూపు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో మిర్చి పంట పండుతుంది. దానికి ఎకరాకు ఐదారు బస్తాల యూరియా పడుతుంది. అలాంటిది రెండు బస్తాలే ఇస్తే మిగతావి ఎక్కడికి పోవాలి. వరికి ఎకరానికి మూడు బస్తాలు అవసరమైతే రెండు ఇస్తామంటే రైతులు ఏం కావాలి. యాప్‌లు పెట్టి పోలీసు బందోబస్తు మధ్య పోలీస్ స్టేషన్లలో యూరియా పంచడం అత్యంత దారుణం అని హరీశ్‌రావు ఆగ్రహించారు.

**33 రకాలకు ఇస్తామని 7కు ఎందుకు తగ్గించారో చెప్పాలి..**

కేంద్ర ప్రభుత్వం అటు డీజిల్ ధరలు, ఇటు ఎరువుల ధరలు పెంచి రైతు మీద మోయలేని భారం మోపుతోంది, కానీ దానికి తగ్గట్టుగా మద్దతు ధర మాత్రం ఆ స్థాయిలో పెంచడం లేదు. ఎన్నికల ముందు అన్ని పంటలకు బోనస్ అన్నారు, తర్వాత వరికి మాత్రమే అన్నారు, ఆ తర్వాత సన్నాలకు మాత్రమే అన్నారు. ఆ సన్నాల్లో కూడా 33 రకాలకే బోనస్ అన్నారు. ఇప్పుడు నిన్నటి కేబినెట్ తర్వాత షావుకారు లెక్క చల్లగా కేవలం 7 రకాల సన్నాలకు మాత్రమే బోనస్ అంటున్నారు. ఆ 7 రకాల్లో బీపీటీ 520 లాంటి రకాలకు విపరీతమైన చీడపీడలు ఉంటాయి. దిగుబడి కూడా ఎకరానికి కేవలం 20 క్వింటాళ్లే వస్తుంది. అదే వేరే వరి రకం అయితే 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. తక్కువ దిగుబడి వచ్చే పంట వేస్తే రూ. 500 బోనస్ కంటే రైతే ఎక్కువ లాస్ అవుతాడు. బోనస్ ఇచ్చే రకాలను 33 నుంచి 7 రకాలకు ఎందుకు కుదించారో సమాధానం చెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు.

**రేవంత్ ఎకరానికో మీటింగ్ పెడుతుండు..**

పోయిన యాసంగికి రూ. 1200 కోట్ల బోనస్ ఎగ్గొట్టారు, ఈ వానాకాలం రూ. 700 కోట్ల బోనస్ ఎగ్గొట్టారు. ఇప్పటికే సగం మంది రైతులు మీరు చెప్పిన 33 రకాల సన్నాలకు సరిపడా నారు కూడా పోశారు, ఇప్పుడు ఆ రైతుల పరిస్థితి ఏంటి. కేసీఆర్ ఏనాడూ రైతుబంధు వేయడానికి మీటింగ్ పెట్టలేదు. సమయానికి ఎలాంటి ఆర్భాటం లేకుండా 11 విడతల్లో రూ. 74 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో వేశారు. కానీ రేవంత్ రెడ్డి ఎకరానికో మీటింగ్ పెడుతున్నాడు. మార్చి 22న సిద్దిపేటకు వచ్చి ఆర్భాటంగా ఒక ఎకరాకు వేశాడు. కేసీఆర్ జగిత్యాల వెళ్లగానే ఇంకో మీటింగ్ పెట్టి మరో ఎకరానికి వేశాడు, నిన్న మధిరలో ఇంకో ఎకరానికి ఇస్తామని ప్రకటించాడు అని హరీశ్ ఎద్దేవా చేశారు. నర్మెట్టలో ఆయిల్ ఫ్యాక్టరీకి రిబ్బన్ కట్ చేయడానికి వచ్చి కనీసం సిగ్గు లేకుండా 45 రోజుల్లో రైతుబంధు పూర్తి చేస్తామని ఒట్టిగా మాటలు చెప్పావు రేవంత్ రెడ్డి. 91 రోజులైనా నువ్వు చెప్పిన ఆ తొమ్మిది వేల కోట్లు ఇంకా రైతుల ఖాతాల్లో పడలేదు. ఎన్నికల ముందు రైతుబంధు రూ.10,000 ఉంటే రూ.15,000 ఇస్తామని చెప్పావు. కానీ 2024-25 వానాకాలం రైతుబంధు ఏ ఒక్క ఎకరానికి కూడా ఇవ్వకుండా గుండు సున్నా చేశావు. 2024-25 యాసంగికి మూడెకరాలకు ఇచ్చి మిగతా అందరికీ ఎగ్గొట్టారు. 2025-26 యాసంగికి రెండెకరాలకు ఇచ్చి మిగతా రైతులకు ఎగ్గొట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ ఐదు పంటలు కలుపుకుని రైతుభరోసా కింద రైతాంగానికి ప్రభుత్వం బాకీ పడిన మొత్తం ఏకంగా రూ. 29,358 కోట్లు అని పేర్కొన్నారు. రైతుబీమా గురించి నిన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. జనవరి నుంచి ఇప్పటివరకు ఏ జిల్లాకు వెళ్లినా రైతుబీమా ఆగిందా లేదా అన్నది మీరే సమాధానం చెప్పాలి. జనవరి నెల నుంచి ఈరోజు వరకు చనిపోయిన 7,600 మంది రైతులకు ఐదు నెలలుగా రైతు బీమా డబ్బులు ఎందుకు పడలేదో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల సమాధానం చెప్పాలి. ఎల్ఐసీకి ప్రీమియం కట్టకపోవడం వల్లే చనిపోయిన రైతులకు బీమా రావడం లేదని స్పష్టంగా తెలుస్తోంది. కేసీఆర్ ప్రభుత్వంలో చనిపోయిన పది రోజుల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా ఖాతాల్లో పడే రైతు బీమా.. ఇప్పుడు ఐదు నెలలైనా ఎందుకు రావడం లేదు? కేసీఆర్ ప్రభుత్వంలో ఏ పంట పండించినా మద్దతు ధర వస్తుందనే ధీమా రైతులకు ఉండేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ధీమా లేకుండా చేసింది అని ఆరోపించారు. కొనుగోళ్లు ఖతం, రైతుబంధు ఖతం, రైతుబీమా ఖతం, యూరియా ఖతం.. రైతులకు గోచి తప్ప ఏమీ మిగిల్చేటట్టు లేదు ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం. రాహుల్ గాంధీ జన్మదినం నాడే 'రైతు డిక్లరేషన్'ను బొందపెట్టారు. కేసీఆర్ తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చితే, పంటలు కొనలేక రేవంత్ రెడ్డి చేతులెత్తేశారు. దేశానికి అన్నం పెట్టే రైతే ఏ ప్రభుత్వానికైనా ప్రథమ ప్రాధాన్యతగా ఉండాలి. నిన్న కేబినెట్‌లో తీసుకున్న ఈ కర్కశ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకుని, రైతులకు క్షమాపణ చెప్పి, అన్ని పంటలను యథావిధిగా కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు.


# పోడు రైతులకు అండగా ఉంటా ఎమ్మెల్యే పాయం

**అటవీశాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే**

**బోటిగూడెం, బందగిరినగర్ రైతుల సమస్యపై సానుకూల స్పందన**

**మళ్లీ సర్వే నిర్వహించాలని అధికారులకు ఆదేశం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** పినపాక మండలంలోని బోటిగూడెం, బందగిరినగర్ గ్రామాలకు చెందిన గిరిజన పోడు రైతుల సమస్యపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తక్షణమే స్పందించారు. అటవీశాఖ అధికారులు తమను వ్యవసాయం చేసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారని రైతులు పినపాక మండలంలో పర్యటించిన ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. వినతిపత్రంపై ఆయన సానుకూలంగా స్పందించి, వారికి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు.గత కొంతకాలంగా బోటిగూడెం, బందగిరినగర్ గ్రామాల్లోని సుమారు 45 గిరిజన కుటుంబాలు పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయి. అయితే ఇటీవల అటవీశాఖ అధికారులు వారి వ్యవసాయ పనులను అడ్డుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ జీవనాధారమైన భూములను కాపాడాలని కోరుతూ గిరిజన రైతులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి తమ సమస్యను వివరించారు.రైతుల ఆవేదనను విన్న ఎమ్మెల్యే వెంటనే అటవీశాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గిరిజన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, సంబంధిత భూములపై మరోసారి సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన గిరిజన



రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, వారి హక్కులను పరిరక్షించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే స్పందనపై బోటిగూడెం, బందగిరినగర్ గ్రామాల గిరిజన రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ముత్తంగిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**మరోసారి ఉదారతను చాటిన నీలం మధు**

**రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పుట్టిన పిల్లలకు 20వేల రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్**

**తెల్లాపూర్ జిహెచ్ఎంసీ సిబ్బందికి నిత్యావసరాలు పంపిణీ**

**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19 :** బుధవారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ముత్తంగి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, సేవా కార్యక్రమాలతో మిన్నంటాయి. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. కేవలం కేక్ కటింగ్స్, హంగామా వంటి ఆడంబరాలకు పోకుండా, సమాజంలోని అట్టడుగు వర్గాలకు, నిరుపేదలకు అండగా నిలిచేలా పలు వినూత్న సేవా కార్యక్రమాలను చేపట్టడం ఈ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని నీలం మధు ముదిరాజ్ తన అపారమైన ఉదారతను చాటుకుంటూ పసికందుల భవిష్యత్తుకు భరోసా కల్పించారు. పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ రోజు జన్మించిన పసికందులకు వారి భవిష్యత్తు భద్రత కొరకు ప్రతి సంవత్సరం లాగే ఈ సారికూడా తలా 20 వేల రూపాయల చొప్పున ఫిక్స్డ్ డిపాజిట్ చెక్కు లను అందజేయనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ప్రసవాలు చేసుకునే నిరుపేద కుటుంబాలకు ఈ సాయం కొండంత అండగా





నిలిచింది. అదేవిధంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ అహర్నిశలు శ్రమిస్తున్న జీహెచ్ఎంసీ సఫాయి కార్మికులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం వారి కుటుంబాలకు అవసరమైన నిత్యవసర వస్తువుల కిట్లను నీలం మధు ముదిరాజ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సమాజ సేవలో భాగస్వాములవుతున్న కార్మికులను గౌరవించుకోవడం మన అందరి బాధ్యతని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశంలో ద్వేషాన్ని తొలగించి, ప్రేమాభిమానాలను నింపడమే లక్ష్యంగా రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' చేపట్టారని, ఆయన ఆశయాలు, త్యాగాలు దేశ యువతకు ఎంతో ఆదర్శమని కొనియాడారు. దేశ రక్షణే ధ్యేయంగా, పేదల గొంతుకగా ఆయన నిరంతరం పోరాడుతున్నారని భావోద్వేగంగా మాట్లాడారు. రాహుల్ గాంధీ పుట్టినరోజున పేద ప్రజలకు, కార్మికులకు సేవ చేయడం ద్వారా ఆయనకు నిజమైన జన్మదిన కానుక ఇస్తున్నామని, పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన పసికందుల భవిష్యత్తుకు చిన్న సాయం అందించడం, అలాగే ఎండనక వాననక కష్టపడే మన జీహెచ్ఎంసీ కార్మికులను ఆదుకోవడం తమకు దక్కిన అద్భుతమైన అవకాశంగా భావిస్తున్నానని చెప్పారు. రాబోయే రోజుల్లో మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని, రాహుల్ గాంధీ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రజల పక్షాన నిలబడి మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నీలం మధు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, సంగన్నగారి గోపాల్, నరసింహ రెడ్డి, వెంకటేష్ నాయక్, రాఘవేంద్ర, నారాయణదాసు, సంపత్ రెడ్డి, మణికంఠ, సందీప్ గౌడ్, జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కోల్కూరి నరసింహారెడ్డి, అశోక్ ముదిరాజ్, మధు పంతులు, గడ్డ యాదయ్య, గుండ్ల మహేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి,గోపాలకృష్ణ, సందీప్ యాదవ్, దశరథ్, ప్రవీణ్, విఠల్, రంజిత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున్న పాల్గొనారు.

## అయోధ్య రామాలయంలో విరాళాల గోల్ మాల్ ?

# యోగీ సర్కార్ సంచలన నిర్ణయం..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, ఉత్తరప్రదేశ్:** అయోధ్య శ్రీరామ మందిరానికి భక్తులు సమర్పించిన విరాళాలలో భారీగా ఆర్థిక అక్రమాలు జరిగాయంటూ వస్తున్న ఆరోపణలపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేందుకు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధికారికంగా చేసిన విజ్ఞప్తి మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

**అయోధ్య విరాళాలపై యోగీ**

ఈ సున్నితమైన అంశంపై స్పందించిన సీఎం యోగి ఆదిత్యనాథ్, దర్యాప్తు పూర్తయ్యే వరకు రాజకీయ పార్టీలు, రామభక్తులు నిరాధారమైన వ్యాఖ్యలు చేయవద్దని కోరారు. రామమందిరం నిర్మాణం కోసం దాదాపు 500 ఏళ్ల పాటు సుదీర్ఘంగా వేచి చూసిన భక్తులు, నిజానిజాలు బయటకు రావడానికి మరో 15 రోజులు ఓపిక పట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసులో నిజాలు త్వరలోనే వెలుగులోకి వస్తాయని భరోసా ఇచ్చారు.

**దర్యాప్తు కోసం త్రిసభ్య కమిటీ**

ఈ వివాదంపై సత్యాలను నిగ్గుతేల్చేందుకు ప్రభుత్వం ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన ఎస్ఐటీని రంగంలోకి దించింది. ఈ కమిటీలో లక్నో డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ పంత్, ఐజీ కిరణ్ ఎస్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి నీల్ రతన్ సభ్యులుగా ఉన్నారు. దర్యాప్తును వేగవంతం చేసి, ప్రాథమిక మరియు తుది నివేదికలను వీలైనంత త్వరగా





సమర్పించాలని ప్రభుత్వం వీరిని ఆదేశించింది. విచారణలో దోషులుగా తేలిన వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని సీఎం హెచ్చరించారు.

**బయటపడిందిలా**

అయోధ్య మాజీ ఎమ్మెల్యే, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు పవన్ పాండే ఈ ఆలయ విరాళాల అంశాన్ని మొదటిసారిగా తెరపైకి తెచ్చారు. ఆలయానికి సమర్పించిన విరాళాలలో సుమారు రూ. 7 కోట్ల నుంచి రూ. 7.5 కోట్ల వరకు అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ సైతం స్పందిస్తూ నిష్పక్షపాత విచారణతో పాటు ఆలయ సీసీటీవీ దృశ్యాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ సైతం బీజేపీ వైఖరిని తప్పుపట్టారు.

**ఆరోపణలు తోసిపుచ్చిన ట్రస్ట్:**


అయితే ప్రతిపక్షాల ఆరోపణలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ పూర్తిగా త్రోసిపుచ్చింది. ఆలయానికి సంబంధించిన ప్రతి లావాదేవీ అధికారికంగా, అత్యంత పారదర్శకంగా సాగుతున్నట్లు ట్రస్ట్ ప్రతినిధి మహంత్ దినేంద్ర దాస్ మహారాజ్ స్పష్టం చేశారు. ఎవరి వద్దనైనా ఆధారాలు ఉంటే వాటిని ఎస్ఐటీకి సమర్పించవచ్చుని సీఎం యోగి పేర్కొన్నారు. నిరాధారమైన ప్రచారాలతో పవిత్ర అయోధ్య ధామ్ ప్రతిష్టను దెబ్బతీయవద్దని ఆయన హితవు పలికారు.

## హాట్రిక్ కొట్టిన సందిల భాస్కర్ కు గుర్రం నరసింహులు సన్మానం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట పాల సొసైటీ చైర్మన్ గా మదర్ డైరి డైరక్టర్ గా కొనసాగుతున్న సందిల భాస్కర్ గౌడ్ మూడోవసారి వరుసగా చైర్మన్ గా ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన సందర్భంగా ఆలేరు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపి చేనేతశావాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా గెలుపు పట్ల "కాక" కు గుర్రం నరసింహులు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణంలోని రైతులు, డైరెక్టర్లు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డబ్బులిచ్చి మరీ కరోనా ప్రయోగాలు.. వైరస్ లీక్‌పై బయటపడ్డ అసలు నిజాలు!




***హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19 :*** ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి మూలాలకు సంబంధించి అమెరికా రాజకీయాల్లో మరోసారి పెనుసంచలనం రేగింది. జో బైడెన్ ప్రభుత్వంలోని మాజీ ప్రధాన వైద్య సలహాదారు డాక్టర్ ఆంథోనీ ఫౌచీ.. చైనాలోని వూహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్‌కు నిధులు సమకూర్చారని అమెరికా మాజీ నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బార్డ్ గురువారం సంచలన పత్రాలను విడుదల చేశారు. తన పదవీకాలం చివరి రోజు ఆమె ఈ రహస్య పత్రాలను బహిర్గతం చేశారు. కరోనా మహమ్మారి వ్యాప్తికి కారణమైన ల్యాబ్‌కు అమెరికా పన్నుల రూపంలో వచ్చిన మిలియన్ల కొద్దీ డాలర్లను ఆంథోనీ ఫౌచీ డైవర్ట్ చేశారని తులసి గబ్బార్డ్ ఆరోపించారు.తులసి గబ్బార్డ్ ఆఫీస్ విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం.. గబ్బార్డ్ విడుదల చేసిన పత్రాలు అంతకుముందెన్నడూ బయటపడలేదని తెలుస్తోంది. 'గెయిన్-ఆఫ్-ఫంక్షన్'(వైరస్‌ల తీవ్రతను పెంచే ప్రమాదకరమైన పరిశోధనలు) పేరుతో కరోనా వైరస్‌లపై ప్రయోగాలు చేయడానికి ఆంథోనీ ఫౌచీ నేతృత్వంలోని ఎన్ఐఏఐడీ నిధులు కేటాయించినట్లు ఈ పత్రాలు స్పష్టం చేస్తున్నాయి. అంతే కాకుండా వైరస్ వూహాన్ ల్యాబ్ నుంచే లీక్ అయిందనే నిజాలను తొక్కి పెట్టేందుకు ఫౌచీ కొందరు రాజకీయ నాయకులతో కలిసి ఇంటెలిజెన్స్ వర్గాలపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని.. అమెరికన్లను తప్పుదోవ పట్టించారని ఆమె ఆరోపించారు.ఇదిలా ఉండగా.. ఆంథోనీ ఫౌచీ 2024లో అమెరికా కాంగ్రెస్ ముందు ప్రమాణం చేసి అబద్ధాలు చెప్పారని తులసి గబ్బార్డ్ పేర్కొన్నారు. ఆ సమయంలో వైరస్ రీసెర్చ్ గురించి ఇంటెలిజెన్స్ అధికారులతో జరిపిన చర్చలపై ఆంథోనీ ఫౌచీని ప్రశ్నించగా.. తనకేమీ తెలీదంటూ ఆయన అబద్ధాలు ఆడారని ఈ పత్రాలు నిరూపిస్తున్నాయంటూ వెల్లడించారు. ఫార్మా కంపెనీల స్వార్థం కోసం, ట్రిలియన్ డాలర్ల విలువైన సార్వత్రిక వ్యాక్సిన్ల తయారీ కోసమే ఫౌచీ ఇలాంటి ప్రమాదకరమైన పరిశోధనలకు మద్దతు ఇచ్చారని.. కొవిడ్ వ్యాప్తి సహజంగా జరిగిందేనని నమ్మించడానికి స్వయంగా కొందరు సైంటిస్టులతో తప్పుడు నివేదికలు రాయించారని గబ్బార్డ్ కార్యాలయం విమర్శించింది.ఈ కరోనా పరిశోధనల వ్యవహారంపై తులసి గబ్బార్డ్ మాట్లాడుతూ.. కరోనా మహమ్మారి వల్ల అమెరికాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు తీవ్రమైన బాధలను, నష్టాలను అనుభవించారని గుర్తుచేశారు. ఇన్నాళ్లుగా అబద్ధాలు, సెన్సార్‌షిప్, నిజాలను దాచిపెట్టే ప్రయత్నాలు జరిగాయని.. ఇకనైనా అమెరికా ప్రజలకు పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం లభించాల్సిన అవసరం ఉందని తులసి గబ్బార్డ్ స్పష్టం చేశారు. ఆంథోనీ ఫౌచీ లాంటి అధికారులు తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి దేశాధ్యక్షుడికి కూడా కీలక సమాచారం అందకుండా అడ్డుకున్నారని ఆమె మండిపడ్డారు. ఈ ఆరోపణలపై డాక్టర్ ఆంథోనీ ఫౌచీ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం గమనార్హం.

## నక్సల్బరీ పంథాకు మరణం లేదు

**దోపిడీ వర్గాల పాలనలో సామాన్య ప్రజలకు మేలు జరగదు.....**

**కామ్రేడ్ కర్రె పాండరన్న ప్రథమ వర్ధంతి సభ లో స్పష్టం చేసిన సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ**

**అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్**






**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భారత దోపిడీ పాలక వర్గాలు పోటీ పడి పాలనను కొనసాగించినప్పటికి భారత ప్రజలకు ఎలాంటి మేలు జరగకపోగా ప్రజల జీవించే హక్కును కనీస స్వేచ్ఛను హరించి వేయడంతో పాటు సౌకర్యాలను సమానత్వాన్ని లేకుండా చేస్తూ ప్రజలను వివిధ రూపాలలో దోపిడీ పీడనలకు గురుచేస్తున్నరని గడిచిన 79 సంవత్సరాల పాలన ముఖ్యంగా బీజేపీ మోడీ 12 సంవత్సరాల మతోన్మాద పాలన తీరూ స్పష్టం చేస్తుందని, ప్రజలకు ప్రత్యామ్నాయం, విముక్తి మార్గం ఒక్క నక్సల్బరీ పంథా ద్వారానే సాధ్యమని, అందుకు నక్సల్బరీ మార్గానికి మరణ మంటూ లేదని, కామ్రేడ్ కర్రె పాండరన్న ఈ పంథా మార్గంలోనే అమరత్వం పొందే వరకు విప్లవోద్యమంలో ముందు వరుసలో ఉన్నాడని సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ లు అన్నారు. జూన్ 19 శుక్రవారం రోజు యాదగిరిగుట్ట మండలం మల్లపురం గ్రామంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సీనియర్ నాయకుడు కామ్రేడ్ కర్రె పాండరన్న ప్రథమ వర్ధంతి సభ మల్లపురంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామ పంచాయతీలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జండా గ్రామ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మోటే అంజయ్య జెండాను ఎగురవేయగా కామ్రేడ్ పాండరన్న చిత్ర పటానికి పాండరన్న సతీమణి కర్రె లక్ష్మి, వారి కుమారులు కర్రె జహంగీర్, కర్రె మధు, కోడళ్ళు కర్రె భాగ్య, కర్రె శిరీష, పుప్పాల సత్తయ్య పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి రెండు నిముషాలు సంతాప సూచకంగా మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ పాండరన్న వర్ధంతి సభలో జనార్ధన్, సహదేవ్, అడివయ్య, కుమార్ లు మాట్లాడుతూ... కామ్రేడ్ పాండరన్న, సీపీఐ ఎం.ఎల్ ఆవిర్భావ కాలం నుండి విప్లవోద్యమంలో కొనసాగుతూ వస్తూ ఆలేరు ప్రాంత అమరవీరులు కామ్రేడ్ బంద్రు నర్సింహులు, కామ్రేడ్ కటకం అంజన్న, ఘపూర్, సాధిక్, పారెల్లి యాదన్న, పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి, కట్టా నర్సింహారెడ్డి ల నాయకత్వంలో దున్నే వారికే భూమి పోరులో రైతాంగ పోరాటంలో జీతగాళ్లకు వేతనాలు వ్యవసాయ కూలీలకు జీవనోపాధి కూలీ రేట్లు దొరల దోపిడీకి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన మహోద్యమంలో అగ్రభాగాన ఉన్నాడని తెలిపారు. నేడు బీజేపీ మోడీ ప్రభుత్వం ప్రశ్నించే వాళ్ల పై అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధంగా దాడులను కొనసాగిస్తుందని నీట్ పేపర్ లీకేజీ వల్ల దేశంలో కోట్లాది మంది మెడికో విద్యార్థుల భవిష్యత్ అగమయిందని నిరసన వ్యక్తం చేస్తూ, అందుకు బాధ్యుడైన కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రజాస్వామ్య బద్దంగా పోరాడుతుంటే కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకులు అభిజిత్ దీఫ్కేతదితరులపై దాడులు చేయడం దుర్మార్గమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బర్మ బాబు, చిర బోయిన కొమురయ్య, అరుణోదయ జిల్లా కార్యదర్శి వై.సిద్దులు, పీడీఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఉదయ్, కళ్లెం బాల్ నర్సయ్య, కళ్లెం శ్రీను, ఆకుల కృష్ణ, ఇక్కిరి సిద్దులు, పెద్దమ్మల రాములు, హమాలీ కార్మిక ప్రతినిధి సంచు రాములు, గ్రామ యువకులు బావండ్ల మహేష్, దుద్దూరు హర్ష, పుర్మ సంపత్, మోటే వినయ్, పుచ్చుల కృష్ణ, పిట్టల భూపాల్, పిట్టల జేషు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో బాధితుడికి 6 లక్షల ఎల్ఓసి...

**ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మల్లెల శ్రీకాంత్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** నా సోదరసమానులు కోరండ్ల శ్రీనివాస్ (సింధు ఆర్ట్స్) అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా ఆపరేషన్ కోసం 6 లక్షల రూపాయలు ఖర్చు ఆవుతున్నందున వారిది నిరుపేద కుటుంబం కావున ఈ విషయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి తెలియజేయగా సానుకూలంగా స్పందించి రూ,6,00,000. ఆరు లక్షల రూపాయల ఎల్ఓసి (లేటర్ ఆఫ్ క్రెడిట్) అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు ఎమ్మెల్యే ఆశీర్వాదంతో ఒక సామాన్య నాయకుని మల్లెల శ్రీకాంత్ చేతుల మీదుగా ఎల్ఓసి నీ వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ప్రత్యేకంగా మల్లెల శ్రీకాంత్ హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

# ఐరాసలో పాకిస్థాన్‌కు భారత్ స్ట్రాంగ్ కౌంటర్...

## పెంచిన భూతమే కాటేస్తోంది.. సింధు జలాల ఒప్పందానికి కాలం చెల్లింది

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, సెంట్రల్ డెస్క్:** ఐక్యరాజ్యసమితి వేదికగా దాయాది పాకిస్థాన్ పై భారత్ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకపడింది. ఉగ్రవాదాన్ని ఒక ప్రభుత్వ విధానంగా పెంచి పోషిస్తూ.. ఇప్పుడు తన సొంత చర్యల ఫలితాలను అనుభవిస్తున్న పాకిస్థాన్‌ను ఒక "ఫ్రాంకెన్‌స్టైన్ దేశం"గా న్యూఢిల్లీ అభివర్ణించింది. తాము ఉగ్రవాద బాధితులమని ఇస్లామాబాద్ చెప్పుకోవడాన్ని భారత్ తీవ్రంగా ప్రశ్నించింది. అంతేకాదు, భారత్-పాక్ మధ్య దశాబ్దాల క్రితం కుదిరిని సింధూ జలాల ఒప్పందానికి కాలం చెల్లిందని స్పష్టం చేసింది.

**తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి దుష్ప్రచారం..**

గురువారం జరిగిన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధి జమ్ము కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. దీనికి ఐరాసలో భారత ప్రతినిధి అనుపమ సింగ్ గట్టిగా బదులిచ్చారు. జమ్ము కశ్మీర్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని స్పష్టం చేశారు. "ఇంకా పరిష్కారం కాని ఏకైక అంశం ఏదైనా ఉందంటే.. భారత భూభాగాలను పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించుకోవడం, వాటిని తిరిగి అప్పగించకపోవడమే" అని ఆమె అన్నారు. కశ్మీర్‌పై పాక్ చేసే దుష్ప్రచారం కేవలం తమ వైఫల్యాలను, అంతర్గత ఆర్థిక సంక్షోభాన్ని కప్పిపుచ్చుకునేందుకేనని నొక్కి చెప్పారు. భారత భూభాగాలపై హక్కులు కోరడం మానేసి, పాకిస్థాన్ మొదట తన సొంత ఇంటిని చక్కదిద్దుకోవాలని అనుపమ సింగ్ చురకలంటించారు.



**వారు పెంచిన భూతమే ఇప్పుడు కాటేస్తోంది..**

"ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం, శిక్షణ ఇవ్వడం ప్రభుత్వ విధానమని అక్కడి రక్షణ మంత్రి స్వయంగా గొప్పలు చెబుతున్నారు. అయినప్పటికీ పాకిస్థాన్ తనను తాను ఉగ్రవాద బాధితురాలిగా పేర్కొనడం హాస్యాస్పదం. ఇది ఒక ఫ్రాంకెన్‌స్టైన్ దేశానికి సజీవ సాక్ష్యం. తమ స్వార్థ ప్రయోజనాల కోసం వారు పెంచిన ఉగ్రవాద భూతమే ఇప్పుడు తిరిగి ఆ దేశాన్నే కాటేస్తోంది" అని అనుపమ సింగ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాగా, గతంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. పాకిస్థాన్ గత మూడు దశాబ్దాలకు పైగా ఉగ్రవాద సంస్థలకు మద్దతు, శిక్షణ ఇచ్చిందని, నిధులు కూడా సమకూర్చినట్లు బహిరంగంగా అంగీకరించిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలను ఉద్దేశించి ఇప్పుడు అనుపమ సింగ్ దాయాదికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

**పాక్ దారుణాలకు నిలువెత్తు సాక్ష్యం..**

ఇక పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఇటీవలే చోటు చేసుకున్న ఉద్రిక్తతలను కూడా అనుమప సింగ్ ప్రస్తావించారు. పీవోకేలోని రావాలాకోట్‌లో పరిస్థితులు రోజురోజుకూ దిగజారుతున్నాయని ఐరాస దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవలే అక్కడ జరిగిన విషాదం.. పాక్ దారుణాలకు నిలువెత్తు సాక్ష్యం అని తెలిపారు. "ఆహారం కోసం చేసిన డిమాండ్లకు.. బుల్లెట్లు, క్రూరత్వమే సమాధానంగా లభించాయి" అని వ్యాఖ్యానించారు. అక్కడ జరుగుతున్న పౌరుల హత్యలు, పీవోకే వ్యాప్తంగా సాగుతున్న క్రూరమైన అణచివేత ఊహించదగిన ఫలితాలేనని వ్యాఖ్యానించారు. ధరల పెరుగుదల, విద్యుత్ ఛార్జీలు, ఆర్థిక ఇబ్బందులకు వ్యతిరేకంగా అక్కడి ప్రజలు పీవోకే వ్యాప్తంగా ఈ నెల ఆరంభంలో నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నిరసనలపై పాక్ సైన్యం ఉక్కుపాదం కారణంగా 16 మంది మరణించారు. 40 మందికిపైగా గాయపడ్డారు.

**ఆ ఒప్పందానికి కాలం చెల్లింది..**

గతేడాది ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌తో భారత్ రద్దు చేసుకున్న సింధూ జలాల ఒప్పందం గురించి కూడా అనుపమ ప్రస్తావించారు. ఆరు దశాబ్దాల క్రితం కుదిరిన సింధు జలాల ఒప్పందం ప్రస్తుత కాలానికి ఏమాత్రం సరిపోదని.. దానికి ఇప్పుడు కాలం చెల్లిపోయిందని పేర్కొన్నారు. తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ లాంటి దేశం స్నేహపూర్వక సంబంధాల ప్రాతిపదికన కుదిరిన ఒప్పందాల ద్వారా ప్రయోజనాలను పొందడానికి అర్హత లేదని తేల్చి చెప్పారు. సింధు జలాల ఒప్పందంపై భారత్ వైఖరి స్పష్టంగా ఉందని ఈ సందర్భంగా అనుపమ సింగ్ స్పష్టం చేశారు.

## *నిజమైన ఓటరును తొలగించరు.. 'సర్'పై ఎన్ రామచందర్ రావు*

***హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, తెలంగాణ బ్యూరో:***

*"సర్" అనేది బీజేపీ కార్యక్రమం కాదు.. నిజమైన ఓటరును తొలగించే ప్రసక్తే లేదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు స్పష్టం చేశారు. నాగోల్‌లో నిర్వహించిన రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యకర్తల కోసం నిర్వహించిన సర్ వర్క్‌షాపును ఉద్దేశించి రామచందర్ రావు మాట్లాడారు. "సర్" ప్రక్రియను అత్యంత గంభీరంగా తీసుకొని, ఓటర్లలో అవగాహన కల్పించేందుకు ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో గతంలో అనేక సార్లు "సర్" ప్రక్రియ నిర్వహించబడిందని, అప్పుడు ఏ రాజకీయ పార్టీ కూడా దీనిని వ్యతిరేకించ లేదని వివరించాను.*




*కానీ ఈసారి మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ ఇతర ప్రతిపక్ష పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో భయాందోళనలు, గందరగోళం సృష్టిస్తున్నాయని రామచందర్ రావు ధ్వజమెత్తారు. ఏ సమాజానికి చెందిన నిజమైన ఓటరుని కూడా తొలగించరు. "సర్" అనేది బీజేపీ కార్యక్రమం కాదు. ఇది ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటరు జాబితా శుద్ధీకరణ ప్రక్రియ. మరణించిన వారి ఓట్లు, డూప్లికేట్ ఓట్లు, నకిలీ ఓట్లు, అక్రమ ఓట్లను తొలగించడమే దీని లక్ష్యం. ప్రతి అర్హత కలిగిన భారత పౌరుడికి ఓటు హక్కు ఉంది. కానీ విదేశీయులు, రోహింగ్యాలు, అక్రమ బంగ్లాదేశీ చొరబాటుదారులకు భారత ఓటరు జాబితాలో చోటు ఉండకూడదు అని ఆయన సూచించారు. ప్రతి బీఎల్ఏ-2 ప్రతినిధి, ప్రతి బీజేపీ కార్యకర్త బూత్‌లను సందర్శించి, ఓటర్లకు సహాయం చేసి, వారి సందేహాలను నివృత్తి చేసి, ఈ ముఖ్యమైన ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను. శుభ్రమైన ఓటరు జాబితానే బలమైన ప్రజాస్వామ్యానికి పునాది అని రామచందర్ రావు పేర్కొన్నారు.*

# రాష్ట్రంలో ప్రభుత్వం కాదు.. మాఫియా నడుస్తోంది : కేటీఆర్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 19, తెలంగాణ డెస్క్:**

తెలంగాణలో గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం నడవడం లేదని, కేవలం మాఫియా మాత్రమే రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ బీఆర్ఎస్ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర నలుమూలలా ఎవరిని కదిలించినా కాంగ్రెస్ అరాచక పాలనపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని, అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణలో ఎగిరేది ముమ్మాటికీ గులాబీ జెండా మాత్రమేనని స్పష్టంచేశారు. ఏ ఎన్నికలొచ్చినా పార్టీ గెలుపు కోసం కార్యకర్తలే కథానాయకులై కదంతొక్కాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇవాళ మల్కాజ్‌గిరిలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. జిల్లాలతో పాటు హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరిలోనూ ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టేందుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే, ఇక్కడి సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్లపై కూడా బీఆర్ఎస్ జెండా రెపరెపలాడటం ఖాయమని కేటీఆర్ వెల్లడించారు.

**ప్రజలు బీఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తున్నరు..**

తెలంగాణకు మళ్లీ మంచిరోజులు రావాలన్నా, హైదరాబాద్ అభివృద్ధి పట్టాలపై పరుగులు పెట్టాలన్న అది బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ప్రజలు గుండెలనిండా ఆశీర్వదిస్తున్నారని కేటీఆర్ అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారథ్యంలో రాష్ట్రంలో తొమ్మిదిన్నరేళ్లపాటు అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల మాదిరిగా ముందుకు సాగాయని కేటీఆర్ తెలిపారు. 2014 కు ముందు ఎండాకాలం వచ్చిందంటే చాలు కరెంట్ కష్టాలతో ప్రజలు అల్లాడిపోయే వారని గుర్తుచేశారు. అపార్ట్మెంట్లు, దుకాణాల వద్ద జనరేటర్ల మోత మోగేదని, ప్రజల జేబులు ఖాళీ అయ్యేవని తెలిపారు. పరిశ్రమలకు మూడురోజుల పాటు పవర్ హాలిడేలు ప్రకటిస్తే, ఇందిరా పార్క్ వద్ద ధర్నాలు చేసే దుస్థితి ఉండేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కరెంట్‌తోపాటు తాగునీటి కూడా తండ్లాట ఉండేదని, ఖైరతాబాద్ లోని జలమండలి ముందు ఖాళీ బిందెలతో ప్రతినిత్యం ధర్నాలు, నిరసనలు హోరెత్తిపోయేవని అన్నారు.

**కరెంటు సమస్యను శాశ్వతంగా తీర్చారు..**

కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేప్టటిన ఆరు నెలల్లోనే ఆరు దశాబ్దాల కరెంట్ సమస్యను శాశ్వతంగా తీర్చారని, లక్ష కోట్లు ఖర్చుపెట్టి అటు వ్యవసాయానికి, ఇటు గృహ అవసరాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. హైదరాబాద్ వాసుల తాగునీటి కష్టాలను తీర్చి, ఏకంగా 25 వేల లీటర్ల వరకు ప్రతి ఇంటికి ఉచితంగా ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అనే విషయాన్ని గుర్తుచేశారు. సంక్షేమ రంగంలో స్వర్ణయుగాన్ని ఆవిష్కరించామని, రూ. 200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 పెంచుకున్నామని, ఒక్క హైదరాబాద్‌లోనే లక్ష డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టామని తెలిపారు. మల్కాజ్‌గిరిలోనే 3500 డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చుకున్నామని తెలిపారు. 15 లక్షల మంది ఆడబిడ్డల పెండ్లిళ్లకు కళ్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలు అందించి ఆదుకున్న మేనమామ కేసీఆర్ అని వెల్లడించారు.

**సినిమా హిట్టో ఫట్టో చెప్పాలి..**

ట్రెయిలర్ చూస్తేనే సినిమా హిట్టో, ఫట్టో చెప్పే రోజులివని, అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సగం సినిమా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్ అసమర్థ పాలనను చూసి తిట్టుకోని రోజు లేదని స్పష్టం చేశారు. అన్నం ఉడికిందా లేదా అని చెప్పడానికి మెతుకు చాలని, 30 నెలల్లో తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేసిందని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ నాడు పెద్ద పెద్ద మాటలు చెప్పాడని, తులం బంగారం ఇస్తాం, రైతుభరోసా 15 వేలు చేస్తాం, పెన్షన్‌ను డబుల్ చేస్తామని అడ్డగోలు హామీలిచ్చారని దుయ్యబట్టారు. చివరికి అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, డిక్లరేషన్ల పేరిట చేసిన మోసం రెండున్నరేళ్ల పాలనలో పూర్తిగా బట్టబయలైందని మండిపడ్డారు. వంద రోజుల్లోనే అన్నీ హామీలు అమలు చేస్తామని పంచిన గ్యారెంటీ కార్డుకు కాంగ్రెస్ సర్కారు పాతరేసిందని విమర్శించారు. గ్యారెంటీ కార్డును భద్రంగా పెట్టుకోవాలని చెప్పిన డిప్యూటీ సీఎం మాటలు నీటి మూటలయ్యాయని అన్నారు. గ్యారెంటీల సంగతి ఏమైందని సీఎంను ప్రశ్నిస్తే, గుడ్లు పీకి గోటీలు ఆడతా, పేగులు మెడలో వేసుకుంటా అని తిట్ల పురాణం అందుకుంటున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.



## సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది

పురాణ రహస్యాలు, దివ్యశక్తుల మహిమలు, సాహసభరితమైన అంశాల కలయికతో శుక్రవారం విడుదలైన 'నాగబంధం' ట్రైలర్ విజువల్ ఫీస్ట్‌లా సాగింది. విరాట్‌కర్ణ కథానాయకుడిగా అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న 'నాగబంధం-ది సీక్రెట్ ట్రెజర్' ట్రైలర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. శతాబ్దాల నాటి రహస్యం చుట్టూ నడిచిన ఈ కథలో అనంత పద్మనాభ స్వామి ఆలయంలో భద్రపరచబడిన పవిత్రమైన బ్రహ్మకమలం కీలకమైన అంశంగా కనిపించింది.తరాలుగా రక్షింపబడుతున్న బ్రహ్మ కమలంను స్వాధీనం చేసుకోవాలనే దుష్టశక్తుల పన్నాగాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. శివుడి ఆవిర్భావం, నాగసాధువుల ప్రవేశం ట్రైలర్‌లో ఉత్కంఠను పంచాయి. ఈ సినిమా అద్భుతమైన థియేట్రికల్ అనుభూతినందిస్తుందని, టీమ్ అంతా ఓ విజన్‌తో పనిచేశామని, నిర్మాణపరంగా అత్యున్నతంగా



ఉంటుందని దర్శకుడు అభిషేక్ నామా తెలిపారు. ఈ సినిమా చేయడం దైవానుగ్రహమని, మన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే చిత్రమిదని నిర్మాత కిషోర్ అన్నపురెడ్డి తెలిపారు. పురాతన ఆలయాల రహస్యాన్ని రాబోవు తరాలకు తెలియజేప్పే చిత్రమిదని హీరో విరాట్‌కర్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు అబి-జునైద్‌తో పాటు యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## నాగదుర్గ నాయికగా తెలంగాణ నేపథ్య చిత్రం



తెలంగాణ జానపద గీతాల్లో అద్భుత నాట్యాభినయాన్ని ప్రదర్శిస్తూ మంచి పేరు సంపాదించుకుంది నాగదుర్గ. ఆమె పాటలు, ప్రైవేట్ ఆల్బమ్స్ సోషల్‌మీడియాలో రికార్డు స్థాయి వీక్షణలతో ప్రేక్షకుల్ని అలరించాయి. తాజాగా ఆమె కథానాయికగా అరంగేట్రం చేస్తున్నది. ప్రియదర్శి హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు సుకుమార్, నిర్మాత బన్నీ వాసు తెరకెక్కిస్తుండటం విశేషం.తెలంగాణ నేపథ్య కుటుంబ కథాంశంతో రూపొందనున్న ఈ చిత్రానికి వంశీ రెడ్డి దర్శకత్వం వహించనున్నారు. ఈ నెల 25న లాంఛనంగా సినిమాను ప్రారంభించి, వచ్చే నెలలో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతామని, ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ పేర్కొన్నారు. బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నాయి.

## అవినీతిని ప్రశ్నించే పాత్రలో!



అగ్ర నటుడు నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ భారీ యాక్షన్ చిత్రం రూపొందుతున్న విషయం తెలిసిందే. 'చీదీఖ 111' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. బ్లాక్‌బస్టర్ 'వీరసింహారెడ్డి' తర్వాత వీరి కలయికలో వస్తున్న సినిమా కావడమే అందుకు కారణం. బాలకృష్ణ పుట్టినరోజు కానుకగా ఇటీవల విడుదల చేసిన గ్లింప్స్ కూడా సినిమాపై అంచనాలు పెంచింది. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నది.శుక్రవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా ఇందులోని కాజల్ పోషిస్తున్న పాత్రను పరిచయం చేస్తూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ప్రభుత్వ కార్యాలయ వాతావరణంలో.. ఫైళ్లు, అధికారిక పత్రాల మధ్య కళ్లజోడుతో హుందాగా నిలబడివున్న కాజల్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. కాజల్ గెటప్‌ని బట్టి, ఇందులో ఆమె ప్రభుత్వ అధికారిణి పాత్ర పోషిస్తున్నదని అర్థమవుతున్నది. ఆత్మవిశ్వాసం, నిబద్ధత, స్థిరత్వం ఆమె కళ్లలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. 1993 ముంబై నేపథ్యంలో ఉత్కంఠకు గురిచేసే హింసాత్మక ప్రపంచానికి ఎదురునిలిచే డేర్ డెవిల్‌గా ఇందులో కాజల్ కనిపించనున్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం ముంబైలో చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ యాక్షన్ డ్రామాలో మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా, కెమెరా: అరవింద్ .ఎస్ కశ్యప్, సంగీతం: తమన్.

# SPORTS

## క్లీన్‌స్వీప్ లక్ష్యంగా...



చెన్నై: తొలి రెండు మ్యాచ్‌ల్లో భారీ విజయాలు అందుకున్న టీమిండియా.. అఫ్గానిస్థాన్‌తో ఆఖరి సవాల్‌కు సిద్ధమైంది. చెన్నై చెపాక్ స్టేడియంలో శనివారం జరిగే మూడో, ఆఖరి వన్డేలోనూ అఫ్గాన్ ను చిత్తు చేసి సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయడమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఈ మ్యాచ్‌లో యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్, సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌పైనే అందరి దృష్టి నెలకొంది. విరాట్ కోహ్లీ గాయం నుంచి కోలుకుని తిరిగొస్తే.. కెప్టెన్ గిల్ మళ్లీ ఓపెనర్‌గా రోహిత్ శర్మతో కలిసి బరిలోకి దిగాల్సి ఉంటుంది.ఈ తీవ్ర పోటీ మధ్య వన్డే జట్టులో తన స్థానాన్ని కాపాడుకోవాలంటే జైస్వాల్ ఈ మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాల్సిందే. మరోవైపు సీనియర్ ఆటగాడు కేఎల్ రాహుల్ సరికొత్త సవాలును ఎదుర్కొంటున్నాడు. శ్రేయస్ అయ్యర్ రీఎంట్రీతో రాహుల్ తనకిష్టమైన 5వ స్థానాన్ని వదులుకుని 6వ స్థానంలో బ్యాటింగ్‌కు రావాల్సి వస్తోంది. ఐదో నంబర్‌లో సత్తా చాటిన కేఎల్ ఆరో నంబర్‌లో 15 మ్యాచ్‌ల్లో 41.5 సగటుతో 332 పరుగులు మాత్రమే చేశాడు.ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లలో క్రీజులోకి వచ్చే రాహుల్ వేగంగా పరుగులు రాబడుతూ ఫినిషర్ పాత్రకు ఎంతవరకు అలవాటు పడతాడనేది ఆసక్తికరంగా మారింది. ఇక, బౌలింగ్ విభాగంలో పేసర్ హర్షిత్ రాణా గాయం నుంచి కోలుకుని జట్టులో చేరాడు. గత రెండు మ్యాచ్‌లు ఆడిన అర్ష్‌దీప్ సింగ్ స్థానంలో రాణాను తుది జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు ఈ పర్యటనలో ఏకైక టెస్టు, గత రెండు వన్డేల్లో పూర్తిగా విఫలమైన అఫ్గాన్ కనీసం ఆఖరి మ్యాచ్‌లోనైనా గట్టి పోటీ ఇచ్చి గౌరవప్రదంగా సిరీస్‌ను ముగించాలని భావిస్తోంది.

## అర్జున్ జట్టుకు రజతం




హాంకాంగ్: ఫిడే వరల్డ్ టీమ్ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌లో భారత గ్రాండ్ మాస్టర్, తెలంగాణ కుర్రాడు ఇరిగేశి అర్జున్ నాయకత్వంలోని టీమ్ ఎంజీడీ1 రజతం అందుకుంది. శుక్రవారం ముగిసిన ఈ మెగా టోర్నీలో చైనాకు చెందిన డ్రాగన్ చిల్లింగ్ జట్టు విజేతగా నిలిచింది. చిల్లింగ్, ఎంజీడీ1, హెక్సామైండ్ జట్లు తలో 18 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాయి. అయితే, మెరుగైన టైబ్రేకర్ స్కోరు (647.5) సాధించిన చైనాకు చెందిన డ్రాగన్ చిల్లింగ్ జట్టు టైటిల్‌ను కైవసం చేసుకుంది.డిఫెండింగ్ చాంపియన్ టీమ్ ఎంజీడీ1 జట్టు 632 టైబ్రేకర్ స్కోరుతో రన్నరప్ నిలిచింది. మెజారిటీ ఇండియన్స్‌తో కూడిన ఎంజీడీ జట్టులో అర్జున్ 12 మ్యాచ్‌ల్లో 8 పాయింట్లు సాధించి జట్టును ముందుండి నడిపించాడు. నిహాల్ సరిన్ (10 మ్యాచ్‌ల్లో 6.5), ద్రోణవల్లి హారిక (12 మ్యాచ్‌ల్లో 7.5), లో-రేటింగ్ బోర్డుపై ఆడిన ఆర్యన్ షా (12 మ్యాచ్‌ల్లో 10.5)రన్నరప్‌గా నిలిచినందుకు అర్జున్ జట్టు సుమారు రూ. 70 లక్ష ప్రైజ్ మనీ అందుకుంది.

## డీసీ బ్యాటింగ్ కోచ్‌గా యువరాజ్!

న్యూఢిల్లీ: భారత దిగ్గజ క్రికెటర్ యువరాజ్ సింగ్ కోచ్‌గా మారనున్నాడు. 2027 ఐపీఎల్ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. యువరాజ్‌కు ఇదే తొలి అధికారిక కోచింగ్ బాధ్యత కానుంది. 2019లో తన చివరి ఐపీఎల్ మ్యాచ్ ఆడిన యువీ ఆ తర్వాత అన్ని రకాల పోటీ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. డీసీ క్రికెట్ డైరెక్టర్‌గా భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ బాధ్యతలు స్వీకరించనున్నాడు.దాదా చొరవతోనే యువీ డీసీ బ్యాటింగ్ కోచ్‌గా చేరనున్నాడు. కాగా, 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్‌లను భారత్ నెగ్గడంలో అత్యంత కీలక పాత్ర పోషించిన యువీకి యువ ఆటగాళ్లను తీర్చిదిద్దడంలో అద్భుతమైన ట్రాక్ రికార్డ్ ఉంది. ప్రస్తుత భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాటర్ అభిషేక్ శర్మకు తను వ్యక్తిగత మెంటార్‌గా వ్యవహరించి వారిని మేటి ఆటగాళ్లుగా మార్చాడు. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ సైతం ఫామ్ కోల్పోయిన సమయంలో యువరాజ్ సలహాలు, సూచనలు తీసుకున్నాడు.



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.